STV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక



epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131



సంపుటి : 18 సంచిక : 302 ఎడిటర్ : విక్రం కుమార్ గురువారం 10, జులై 2025 ప్రచురణ : హైదరాబాద్ పేజీలు: 8 వెల: రూ.5


## వారిని కాల్చిపారేయండి
# షేక్ హసీనా ఆడియో లీక్..

- బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా సంచలన ఆడియో లీక్
- నిరసనకారులను కాల్చివేయాలని పోలీసులకు ఆదేశాలు
- గత ఏడాది రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనల నాటి ఘటన
- బీబీసీ పత్రాల ఆధారంగా వెలుగులోకి వచ్చిన ఉదంతం
- అల్లర్లలో 1400 మంది మృతి చెందారని ఐక్యరాజ్యసమితి అంచనా
- ప్రస్తుతం భారత్‌లో తలదాచుకుంటున్న షేక్ హసీనా



2లో

## కృష్ణా జలాల్లో
# కేసీఆర్ ద్రోహం వెయ్యి రెట్లు అధికం



- ఉమ్మడి పాలనలో కన్నా ఆయన హయాంలోనే తీవ్ర అన్యాయం
- జగన్‌తో భారత రాష్ట్ర సమితి అధినేత అనుబంధం.. రాష్ట్రానికి తీరని నష్టం
- పదేళ్లలో ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేదు
- తేదీ చెబితే చర్చకు అసెంబ్లీ సమావేశాలు పెడతాం
- ఎర్రవల్లి ఫాంహౌస్‌లో మాక్ అసెంబ్లీకైనా సిద్ధం.. నేనూ వస్తా
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**జులై 09, సమయం న్యూస్, హైదరాబాద్:** కృష్ణా జలాల్లో కేసీఆర్ తెలంగాణకు తీరని ద్రోహం చేసి మరణశాసనం రాశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఉమ్మడి రాష్ట్ర పాలకులు చేసిన అన్యాయం కంటే.. ఇది వెయ్యి రెట్లు ఎక్కువన్నారు. వైఎస్ జగన్‌తో కేసీఆర్‌కు ఉన్న అనుబంధం రాష్ట్రానికి తీరని నష్టం చేసిందని ఆరోపించారు. భారత రాష్ట్ర సమితి తరువాయి 2లో

# ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నమీబియా అత్యున్నత పురస్కారం



- నమీబియా అత్యున్నత పౌర పురస్కారం అందుకున్న ప్రధాని మోదీ
- అవార్డును ప్రదానం చేసిన నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా
- ఈ గౌరవం పొందిన తొలి భారత నేతగా మోదీ రికార్డు
- 2014 నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం
- ఆరోగ్యం, ఇంధన రంగాల్లో ఇరు దేశాల మధ్య నాలుగు ఒప్పందాలు
- ప్రస్తుత పర్యటనలో నాలుగు దేశాల నుంచి అత్యున్నత గౌరవాలు

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ పురస్కారాన్ని చేర్చుకున్నారు. ఐదు దేశాల పర్యటనలో చివరిగా నమీబియాకు చేరుకున్న ఆయన, ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్'ను అందుకున్నారు. బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది ద్వైత్వా ఈ గౌరవాన్ని ప్రధాని మోదీకి అందజేశారు. ఈ

తరువాయి 2లో



అమర్‌నాథ్ యాత్రకు వెల్లువెత్తిన భక్తులు..
## ఆరు రోజుల్లో లక్ష దాటిన దర్శనాలు

- అమర్‌నాథ్ యాత్రకు భారీగా తరలివస్తున్న భక్తులు
- మొదటి ఆరు రోజుల్లోనే 1.11 లక్షల మందికి పైగా దర్శనం
- జమ్మూ నుంచి మరో 7,579 మంది యాత్రికులతో కొత్త బ్యాచ్ పయనం
- గత ఉగ్రదాడి నేపథ్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు
- యాత్రికులకు సంపూర్ణ సహకారం అందిస్తున్న స్థానిక కశ్మీరీలు

**జులై 09, సమయం న్యూస్ :** పవిత్ర అమర్‌నాథ్ యాత్ర భక్తి శ్రద్ధలతో, అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ విజయవంతంగా కొనసాగుతోంది. తరువాయి 2లో

## ఏపీలో రేపు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్
# ఒకేరోజు 2 కోట్ల మందితో రికార్డుకు సిద్ధం!

- రేపు రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0
- ఒకేరోజు 2.28 కోట్ల మంది భాగస్వామ్యంతో రికార్డుకు సన్నాహాలు
- పుట్టపర్తిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ చేతుల మీదుగా ప్రారంభం
- మంత్రి లోకేశ్ ఆలోచనతో ప్రభుత్వ బడుల్లో ఈ కార్యక్రమం
- తల్లిదండ్రులకు విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డుల అందజేత
- పాఠశాలల పనితీరుపై అభిప్రాయాలు, సూచనల స్వీకరణ

ఆంధ్రప్రదేశ్‌లో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

తరువాయి 2లో





2లో

## ట్రంప్ సుంకాల గండం..
## ఫార్మా, రాగి ఎగుమతులపై ఆందోళన

- రాగి దిగుమతులపై 50 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్
- ఏడాది తర్వాత ఫార్మా ఉత్పత్తులపై 200 శాతం టారిఫ్ హెచ్చరిక
- భారత ఫార్మా ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం
- ఆగస్టు 1 గడువును పొడిగించేది లేదని స్పష్టం చేసిన అమెరికా

**జులై 09, సమయం న్యూస్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాల అస్త్రాన్ని ప్రయోగించారు. ఇప్పటికే ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై భారీ సుంకాలు విధించిన ఆయన, తాజాగా రాగి (కాపర్) దిగుమతులపై ఏకంగా 50 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా ఏడాది తర్వాత ఫార్మా ఉత్పత్తులపై 200 శాతం వరకు పెనుభారం

తరువాయి 2లో



# కరీంనగర్‌లో 2 వేల మంది బాలబాలికలకు సైకిళ్లు

- మోదీ కానుకగా పంపిణీ చేసిన బండి సంజయ్
- తన నియోజకవర్గంలోపదో తరగతి విద్యార్థులందరికీ అందజేస్తానన్న కేంద్ర మంత్రి

**జులై 09, సమయం న్యూస్, కరీంనగర్:** తాను ఎంపీగా ఉన్నంతకాలం తన నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివే విద్యార్థులందరికీ ఏటా ఉచితంగా సైకిళ్లు అందిస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చెప్పారు. ఈ నెల 11 ఆయన పుట్టినరోజు. తరువాయి 2లో

## ట్రంప్ సుంకాల గండం..

# ఫార్మా, రాగి ఎగుమతులపై ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)

మోపనున్నట్లు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ నిర్ణయాలు భారత్‌పై, ముఖ్యంగా దేశ ఫార్మా రంగంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. మంగళవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ట్రంప్ ఈ కీలక ప్రకటన చేశారు. "ఈరోజు మేము రాగిపై చర్యలు తీసుకుంటున్నాం. దానిపై సుంకాన్ని 50 శాతంగా నిర్ణయించబోతున్నాం" అని ఆయన తెలిపారు. ఈ కొత్త సుంకాలు జులై చివరి నాటికి లేదా ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి రావచ్చని అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లట్నిక్ వెల్లడించారు. ఫార్మా రంగంపై కూడా త్వరలోనే ప్రకటన ఉంటుందని, అయితే ఔషధ తయారీ సంస్థలు తమ కార్యకలాపాలను అమెరికాకు మార్చుకోవడానికి ఏడాది నుంచి ఏడాదిన్నర సమయం ఇస్తామని ట్రంప్ స్పష్టం చేశారు. "ఆ తర్వాత వారిపై 200 శాతం వంటి చాలా అధిక రేటుతో సుంకాలు విధిస్తాం" అని ఆయన హెచ్చరించారు. ట్రంప్ తాజా నిర్ణయాలు భారత ఎగుమతిదారులను కలవరపెడుతున్నాయి. అమెరికా భారత ఫార్మా ఉత్పత్తులకు అతిపెద్ద మార్కెట్. 202425 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అమెరికాకు 9.8 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఎగుమతులు జరిగాయి. ఇది మన మొత్తం ఫార్మా ఎగుమతులలో 40 శాతానికి సమానం. ఒకవేళ 200 శాతం సుంకం అమలైతే భారత ఫార్మా పరిశ్రమ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ఇక రాగి ఎగుమతుల్లో అమెరికాకు భారత్ నుంచి 17 శాతం వాటా ఉంది.

## ప్రధానమంత్రి నరేంద్రమోదీకి

# నమీబియా అత్యున్నత పురస్కారం

(మొదటిపేజీ తరువాయి)

పురస్కారం పొందిన తొలి భారతీయ నేతగా ప్రధాని మోదీ నిలవడం గమనార్హం. 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయన అందుకున్న 27వ అంతర్జాతీయ పురస్కారం ఇది. ప్రధానమంత్రి హోదాలో నరేంద్ర మోదీ నమీబియాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటన సందర్భంగా ఆయన ఆ దేశ అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ఆరోగ్య సంరక్షణ, ఇంధనం వంటి కీలక రంగాల్లో సహకారం కోసం నాలుగు ఒప్పందాలపై సంతకాలు చేశారు. కాగా, నమీబియాలో పర్యటించిన మూడో భారత ప్రధానిగా మోదీ నిలిచారు. ఈ నెల 2న ప్రారంభమైన ప్రధాని ఐదు దేశాల పర్యటనలో భాగంగా ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాలను సందర్శించారు. బ్రెజిల్‌లోని రియోలో జరిగిన బ్రిక్స్ సదస్సులో కూడా పాల్గొన్నారు. ఈ పర్యటనలో అర్జెంటీనా మినహా మిగిలిన నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.

## ఏపీలో రేపు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

# ఒకేరోజు 2 కోట్ల మందితో రికార్డుకు సిద్ధం!

(మొదటిపేజీ తరువాయి)

రేపు (గురువారం) రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని విద్యా సంస్థల్లో "మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం) 2.0" నిర్వహించనుంది. ఒకేరోజు దాదాపు 2.28 కోట్ల మందిని భాగస్వాములను చేస్తూ సరికొత్త రికార్డు సృష్టించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగే ప్రధాన కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కాలేజీలతో కలిపి మొత్తం 61 వేల విద్యా సంస్థలు పాలుపంచుకోనున్నాయి. ఈ సమావేశంలో 74.96 లక్షల మంది విద్యార్థులు, 3.32 లక్షల మంది ఉపాధ్యాయులు, కోటిన్నరకు పైగా తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు పాల్గొననున్నారు. కార్పొరేట్ పాఠశాలలకే పరిమితమైన పేరెంట్ టీచర్ సమావేశాలను ప్రభుత్వ బడుల్లోనూ నిర్వహించాలన్న మంత్రి నారా లోకేశ్ ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇది రెండో ముఖ్యమైన విద్యా సంబంధిత కార్యక్రమం కావడం గమనార్హం. ఈ సమావేశం ద్వారా తమ పిల్లల చదువు, ప్రవర్తన, ఇతర నైపుణ్యాల పురోగతిని తల్లిదండ్రులు నేరుగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవచ్చు. విద్యార్థుల సమగ్ర ప్రోగ్రెస్ కార్డులను ఈ సందర్భంగా తల్లిదండ్రులకు అందజేస్తారు. అంతేకాకుండా, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, బోధన తీరుపై తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను, సూచనలను ప్రభుత్వానికి తెలియజేసేందుకు ఇది ఒక చక్కటి వేదికగా ఉపయోగపడనుంది. ఈ కార్యక్రమాన్ని ఏటా పండుగ వాతావరణంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## అమర్‌నాథ్ యాత్రకు వెల్లువెత్తిన భక్తులు..

# ఆరు రోజుల్లో లక్ష దాటిన దర్శనాలు

(మొదటిపేజీ తరువాయి)

యాత్ర ప్రారంభమైన కేవలం ఆరు రోజుల వ్యవధిలోనే 1.11 లక్షల మందికి పైగా భక్తులు మంచులింగాన్ని దర్శించుకున్నారని అధికారులు వెల్లడించారు. భక్తుల రద్దీ నేపథ్యంలో యాత్ర నిర్విఘ్నంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్ నుంచి 7,579 మంది భక్తులతో కూడిన మరో బ్యాచ్ కశ్మీర్‌కు బయలుదేరింది. వీరిలో 3,031 మంది బాల్తాల్ బేస్ క్యాంప్‌కు, 4,548 మంది పహల్గామ్ బేస్ క్యాంప్‌కు ప్రత్యేక భద్రతా కాన్వాయ్‌ల మధ్య తరలివెళ్లినట్లు అధికారులు తెలిపారు. జమ్మూ నుంచి వచ్చే యాత్రికులతో పాటు చాలామంది నేరుగా బాల్తాల్, పహల్గామ్ బేస్ క్యాంపుల వద్దకు చేరుకుని అక్కడికక్కడే రిజిస్ట్రేషన్ (ఆన్‌స్పాట్) చేసుకుని యాత్రలో పాల్గొంటున్నారని శ్రీ అమర్‌నాథ్‌జీ పుణ్యక్షేత్రం బోర్డు (ఎస్ఏఎస్‌బీ) అధికారులు వెల్లడించారు.

**కనీవినీ ఎరుగని భద్రత**

ఏప్రిల్ 22న పహల్గామ్‌లోని బైసరన్ వద్ద ఉగ్రవాదులు 26 మంది పౌరులను లక్ష్యంగా చేసుకుని జరిపిన దాడి నేపథ్యంలో ఈ ఏడాది యాత్రకు అధికారులు అసాధారణ భద్రతా ఏర్పాట్లు చేశారు. సైన్యం, బీఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఎస్ఎస్‌బీ, స్థానిక పోలీసులతో పాటు అదనంగా 180 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలను మోహరించారు. భద్రతా కారణాల రీత్యా ఈ సంవత్సరం యాత్రికులకు హెలికాప్టర్ సేవలను అందుబాటులో ఉంచడం లేదని స్పష్టం చేశారు.

**అండగా నిలుస్తున్న స్థానికులు**

భద్రతాపరమైన ఆందోళనలు ఉన్నప్పటికీ స్థానిక కశ్మీరీలు యాత్రికులకు సంపూర్ణ సహకారం అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. యాత్రికుల మొదటి బ్యాచ్ కశ్మీర్‌లోకి ప్రవేశించగానే స్థానికులు పూలమాలలతో స్వాగతం పలికారు. ఇటీవల శ్రీనగర్‌కు చెందిన కొందరు స్థానికులు 30 కిలోమీటర్లు ప్రయాణించి, యాత్ర ముగించుకుని వస్తున్న భక్తులకు శీతల పానీయాలు, మంచినీరు అందించారు. ఈ యాత్ర ఈ నెల 3న ప్రారంభమైంది. మొత్తం 38 రోజుల పాటు కొనసాగి, శ్రావణ పౌర్ణమి, రక్షాబంధన్ పర్వదినమైన ఆగస్టు 9న ముగియనుంది.

# కృష్ణా జలాల్లో కేసీఆర్ ద్రోహం వెయ్యి రెట్లు అధికం

(మొదటిపేజీ తరువాయి)

పాలనలో జరిగిన తప్పుల్ని తమ ప్రభుత్వం సరిదిద్దుతోంటే ప్రధాన ప్రతిపక్షం ఎదురుదాడి చేస్తోందని ఆక్షేపించారు. గోదావరి, కృష్ణా జలాలపై చర్చించేందుకు సిద్ధమని... కేసీఆర్ ఏ తేదీ చెబితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు పెడదామని సవాల్ విసిరారు. లేదంటే ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో మాక్ అసెంబ్లీ పెట్టడానికైనా తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. కేసీఆర్ కోరితే తాను కూడా ఫాంహౌస్‌కు వెళ్తానని స్పష్టం చేశారు. ప్రజాభవన్‌లో బుధవారం నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

* **పబ్బులు, క్లబ్బులకు నేను వ్యతిరేకం**

"కాళేశ్వరంపై వాస్తవాల నివేదికను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. వాస్తవపరిస్థితులను కేంద్రం ఎదుట ఉంచాం. భారత రాష్ట్ర సమితిను బతికించుకోవడానికి కేసీఆర్ నానా పాట్లు పడుతున్నారు. నీళ్ల సెంటిమెంట్‌ను రేపుతున్నారు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో చర్చిద్దామని కేసీఆర్‌కు సూచించా... సవాల్ చేయలేదు. నీళ్లు, నిధుల శాఖలను కేసీఆర్ కుటుంబమే పదేళ్లు నిర్వహించింది. సాగునీటిశాఖకు కేసీఆర్, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహించారు. ఒకాయన ప్రెస్‌క్లబ్‌కి వెళ్లి చర్చకు రమ్మంటూ సవాల్ చేశారు. ఆయన పేరు చెప్పడం నా స్థాయికి తగదు. నన్ను పబ్బులకు, క్లబ్బులకు పిలవద్దు. వీటికి వ్యక్తిగతంగా నేను వ్యతిరేకం.

* **కేసీఆర్ నిర్ణయాలతో తీరని నష్టం**

కేసీఆర్ తప్పులు చేసి మాపై నెపం మోపుతున్నారు. ఆయన తీసుకున్న నిర్ణయాలు కృష్ణా పరీవాహక ప్రాంత రైతులకు తీరని నష్టం కలిగించాయి. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు తీరని నష్టం వాటిల్లింది. కృష్ణా ప్రాజెక్టులను పూర్తి చేసి ఉంటే... మనం వదిలితేనే ఆంధ్రప్రదేశ్‌కు జలాలు వెళ్లేవి. కేసీఆర్ తీరుతోనే కృష్ణా జలాల్లో ఏపీ దోపిడీ చేస్తోంది. ఈ విషయం అడుగుదామంటే.. ఆయన అసెంబ్లీకి రావడం లేదు. ఇది ప్రజాభవన్... కోట కాదు... ఎవరైనా ధర్మగంట కొడితే ప్రభుత్వం స్పందిస్తుంది... పరిష్కరిస్తుంది. భారత రాష్ట్రసమితి హయాంలో ధర్మగంట తొలగించారు. ధర్నాచౌక్ తొలగించారు. ప్రజాభవన్‌లో సమావేశం అంటే.. హరీశ్‌కు అభ్యంతరమెందుకు? మంత్రి శ్రీధర్‌బాబుకు ఫోన్ చేసి బెదిరిస్తున్నారు.

## వారిని కాల్చిపారేయండి

# షేక్ హసీనా ఆడియో లీక్..

(మొదటిపేజీ తరువాయి)

ఆడియోలో ఉంది. ఈ ఉదంతం ఇప్పుడు బంగ్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. బీబీసీకి చెందిన పత్రాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు ఈ వార్తను ప్రచురించాయి. దీని ప్రకారం, గత సంవత్సరం జులై 18న ఢాకాలోని తన అధికార నివాసం 'గణభబన్' నుంచి ఒక ఉన్నత పోలీస్ అధికారికి హసీనా ఫోన్‌లో ఈ ఆదేశాలు జారీ చేశారు. "నిరసనకారులను అణచివేయడానికి ప్రాణాంతక ఆయుధాలు వాడండి. వాళ్లు ఎక్కడ కనిపిస్తే అక్కడ కాల్చేయండి" అని ఆమె ఆదేశించారు. ఈ ఆదేశాలు జారీ అయిన కొద్ది గంటలకే పోలీసులు నిరసనకారులపై బలప్రయోగం చేసినట్లు బీబీసీ నివేదిక వెల్లడించింది. కాగా, బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారి తీవ్ర అల్లర్లకు దారితీశాయి. ఈ ఘర్షణల్లో సుమారు 1,400 మంది మరణించినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. ఈ నిరసనలు తీవ్రరూపం దాల్చడంతో హసీనా ప్రభుత్వం కుప్పకూలింది. అనంతరం ఆమె దేశం విడిచి భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. ప్రస్తుతం మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం హసీనాను తిరిగి దేశానికి రప్పించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఆమెపై బంగ్లాదేశ్‌లో ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. కోర్టు ధిక్కరణ కేసులో అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ ఆమెకు ఆరు నెలల జైలు శిక్ష విధించడం కూడా గమనార్హం.

# కరీంనగర్‌లో 2 వేల మంది బాలబాలికలకు సైకిళ్లు

(మొదటిపేజీ తరువాయి)

ఆ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం 2 వేల మంది పదో తరగతి బాలబాలికలకు కరీంనగర్‌లోని అంబేద్కర్ మైదానంలో సైకిళ్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. "సీఎస్సార్ నిధులు సమీకరించి మోదీ కానుకగా ఈ సైకిళ్లు అందిస్తున్నా. కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఈ ఏడాది పదో తరగతి చదివే విద్యార్థులందరికీ అందజేస్తా. అతి త్వరలోనే మోదీ కిట్ పేరిట సర్కారు బడుల్లో చదువుతున్న వేల మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్, స్టీల్ బాటిల్, నోటు పుస్తకాలు ఇస్తా. పేదరికం నుంచి కష్టపడి వచ్చిన వ్యక్తిని. పేదల కష్టాలు నాకు తెలుసు. సర్కారు బడుల్లో చదివే విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలి. వారి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలి. నేను ఎంపీగా గెలవడానికి 50 శాతం చిన్నారులే కారణం. పట్టుబట్టి వాళ్ల పెద్దల్ని ఒప్పించి నాకు ఓట్లు వేయించారు. చిన్నారులకు విద్యాపరంగా అన్ని రకాలుగా అండగా నిలబడతా. కరీంనగర్ కలెక్టరు పమేలా సత్పతి సూచనలతోనే ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేపట్టా. బడికి వెళ్లడానికి ఉపయోగపడటమే కాకుండా విద్యార్థుల ఆరోగ్యానికి సైకిళ్లు మేలు చేస్తాయి" అని తెలిపారు. పంపిణీ అనంతరం విద్యార్థులతో కలిసి దాదాపు కి.మీ.మేర సైకిల్ ర్యాలీలో బండి సంజయ్, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మాజీ మేయర్ సునీల్‌రావు పాల్గొన్నారు. విద్యార్థులు బండి సంజయ్‌కి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ అశ్విని, ఆర్డీవో మహేశ్వర్, డీఈవో మొండయ్య పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఏఐ నిబంధనలకు అనుగుణంగా హ్యామ్ రోడ్లు

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

హైదరాబాద్: ఎన్‌హెచ్‌ఏఐ నిబంధనలకు అనుగుణంగా హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రోడ్లను నిర్మిస్తామని రాష్ట్ర రోడ్లుభవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రాలను జిల్లా కేంద్రాలకు అనుసంధానం చేయడంలో హ్యామ్ రోడ్లు కీలకం కానున్నాయని తెలిపారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో బుధవారం రోడ్లు భవనాలు, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. 'టెండర్ల ప్రక్రియను అధికారులు వెంటనే ప్రారంభించాలి. ప్రాధాన్య క్రమంలో హ్యామ్ రోడ్లను నిర్మిస్తాం. వంతెనలను ముందే గుర్తించి రోడ్ల నిర్మాణ సమయంలో ప్రమాదాలు జరగకుండా చూడాలి. రాష్ట్రంలో 50 శాతం రోడ్లు హ్యామ్ పద్ధతిలో అభివృద్ధి చేస్తాం. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తరభాగం టెండర్ల ప్రారంభంతో పాటు దక్షిణభాగం ఆమోదం కోసం త్వరలోనే ప్రధాని మోదీ, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలుస్తాం. ఎన్‌హెచ్ 65 రహదారి పురోగతి పనుల్లో భాగంగా మదీనాగూడ నుంచి సంగారెడ్డి వరకు ఆరు వరుసల రహదారి పనులను వేగవంతం చేయాలి. చివరి దశల్లో ఉన్న టిమ్స్, కలెక్టరేట్లు, ఆర్వోబీ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి' అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ఎన్‌హెచ్‌ఏఐ ఆర్‌వో కృష్ణ ప్రసాద్, ఆర్‌అండ్‌బీ ఈఎన్సీ జయభారతి తదితరులు పాల్గొన్నారు.

# సాగర్‌కు కొనసాగుతున్న వరద ప్రవాహం

- **సుంకేసుల, జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి భారీగా వరద**
- **నాగార్జునసాగర్ జలాశయానికి ఇన్ ఫ్లో 1,05,764 క్యూసెక్కులు**
- **నాగార్జునసాగర్ ప్రస్తుత నీటి మట్టం 534.50 అడుగులు**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణా నదిలో వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి భారీగా వరద నీరు శ్రీశైలం డ్యామ్‌కు చేరుతుండటంతో శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. ప్రాజెక్టు గరిష్ఠ మట్టానికి నీరు చేరడంతో నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నాలుగు గేట్లు తెరిచి నీటిని దిగువకు విడుదల చేశారు. శ్రీశైలం నుంచి లక్షకు పైగా క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు. దీనితో నాగార్జున సాగర్ జలాశయానికి 1,05,764 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. ఔట్ ఫ్లో 9,334 క్యూసెక్కులుగా నమోదైంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 534.50 అడుగులుగా ఉంది. పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 177 టీఎంసీలుగా నమోదైంది.





# శరవేగంగా అభివృద్ధి పనులు

*** పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్ చెరు(రామచంద్రాపురం), జూలై 9, సమయం న్యూస్ : భారతి నగర్ డివిజన్లో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం లోని భారతి నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో 1.26 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు, ప్రహరీగోడ, వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతి నగర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధిలో అందరి తోడ్పాటు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, నాయకులు పరమేష్, ఐలేష్, పృథ్వీరాజ్, వివిధ కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ పై ఎలక్షన్స్ ఎఫెక్ట్..!

*** బడా వ్యాపారులను ముట్టుకునే ధైర్యం లేదా?**

ఆదిలాబాద్, జులై 9 (సమయం న్యూస్) : 'అంబేడ్కర్ చౌక్, నేతాజీ చౌక్ వంటి ప్రధాన చౌక్ లలో రోడ్డుపై చిరు వ్యాపారాల వల్ల ట్రాఫిక్ కు సంబంధించి అనేక ఫిర్యాదులు అందాయి. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాలతో మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలిసి చిరు వ్యాపారాలను అక్కడి నుంచి తొలగించాం. పాత వారు, ఎవరైనా కొత్త వారు వచ్చి మళ్లీ వ్యాపారాలు ప్రారంభించడానికి ప్రయత్నిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. వారి బండ్లు సీజ్ చేసి తిరిగి ఇవ్వం.' మైక్ ద్వారా చేసిన బహిరంగ ప్రకటన ఇది. చిరు వ్యాపారుల పట్ల హెచ్చరించినట్లు మాట్లాడిన అధికారులు..

*** వాళ్లను ముట్టుకునే ధైర్యం లేదా?**

అంబేడ్కర్ చౌక్, గాంధీ చౌక్, పంజాబ్ చౌక్, నేతాజీ చౌక్.. ఇలా ప్రధాన మార్కెట్ లోని చాలా ప్రాంతాల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి మెయిన్ డ్రైనేజీ సిస్టమ్ ను నిర్మించారు. నడవడానికి వీలుండేలా దాన్ని ఫుట్ పాత్ గా అభివృద్ధి చేశారు. అయితే ఆ నిర్మాణాన్నంతా ఎదురుగా ఉన్న దుకాణాదారులు ఆక్రమించేశారు. కనీసం వాహనాల పార్కింగ్ కు కూడా పనికి రాకుండా వ్యాపార సామాగ్రి అంతా పెట్టేస్తున్నారు. దీంతో నడవడానికి ఫుట్ పాత్ లేక రోడ్లపైనే నడవాల్సి రావడంతోపాటు వాహనాలను సైతం రోడ్లపైనే పార్కింగ్ చేయాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతోపాటు ప్రమాదాలు జరిగిన సందర్భాలుసైతం ఉన్నాయి. ట్రాఫిక్ కు ఇబ్బందులు సృష్టిస్తున్నారని ఇటీవల చిరు వ్యాపారులను అక్కడి నుంచి తొలగించారు. పార్కింగ్ స్థలం లేక అక్కడక్కడ వాహనాలు పార్క్ చేస్తున్న వారికి పోలీసులు ఫైన్లు వేస్తున్నారు. అయితే వ్యాపార సముదాయాలకు పార్కింగ్ స్థలం విడిచిపెట్టకుండా.. ఉన్న ఫుట్ పాత్ ను సైతం ఆక్రమించి తమ వ్యాపారాలకు సంబంధించి వస్తువులు, హోర్డింగులు పెట్టుకుంటున్న బడా వ్యాపారులను మాత్రం పల్లెత్తు మాట అనే ధైర్యం అధికారులకు, రాష్ట్ర పాలకులకు లేకుండాపోయింది. పేదలపై ప్రతాపం చూపే పాలకులు.. పెద్దలతో భయపడుతున్నారని పట్టణవాసులు చర్చించుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితికి కారణం మాజీ మంత్రి జోగు రామన్న అని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని ఆరోపించారు. ఆయన హయాంలోనే పెద్దపెద్ద డివైడర్లు నిర్మించారని, దాని వల్లే చిరు వ్యాపారులకు స్థలం లేకుండాపోయిందని విమర్శించారు. అయితే దీనికి బీఆర్ఎస్ మైనార్టీ నేత సాజిదొద్దీన్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో డివైడర్లు నిర్మించినప్పుడు జహీర్ రంజానీ కూడా గులాబీ పార్టీలోనే ఉన్నారని, మున్సిపల్ వైస్ చైర్మన్ గా వ్యవహరించారని గుర్తు చేశారు. మరి అప్పుడు ఈ డివైడర్ల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ రాజీనామా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అయితే కాంగ్రెస్ పార్టీ తరపున చిరు వ్యాపారులకు కాంగ్రెస్ నాయకులు జహీర్, ఖిజర్ పాషా వంటి నాయకుల నుంచి ప్రస్తుతం మద్దతు లభిస్తున్నది. మరోవైపు ఎంఐఎం పట్టణాధ్యక్షుడు నజీర్ సైతం చిరువ్యాపారులకు మద్దతుగా పోరాడుతున్నారు. ఆయన కూడా ప్రస్తుత పరిస్థితికి మాజీ మంత్రి జోగురామన్ననే బాధ్యుడిగా చెబుతున్నారు. ప్రస్తుతం చిరు వ్యాపారులకు కాంగ్రెస్, ఎంఐఎం వంటి పట్టణ స్థాయి నాయకులు మాత్రమే మద్దతు తెలుపుతున్నారు. అయితే త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశముండడంతో చిరు వ్యాపారుల తొలగింపు ప్రభావం ఎలక్షన్స్ పై ఎఫెక్ట్ చూపే అవకాశముంది. కొందరి గెలుపోటములను ప్రభావితం చేసే చాన్స్ ఉంది.









# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

*** మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు**

పటాన్ చెరు, జులై 9, సమయం న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరువులో బుధవారం 3,28,000 విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. పటాన్చెరువు నియోజకవర్గంలోని గుమ్మడిదల మండలానికి చెందిన ముగ్గురికి, పటాన్చెరువు మండలానికి చెందిన ఒకరికి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఆపత్కాలంలో అండగా నిలచి ఆదుకుంటుందని ఆయన అన్నారు. అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






వీరఘట్టం మండలం కిమ్మి గ్రామంలోమహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఉద్యానవన పంటల మొక్కలు, కొబ్బరి, మామిడి మొదలగు మొక్కలు నాటి మరియు సచివాలయాన్ని సందర్శించి గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి గ్రామ ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించారు. ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని అక్కడే అధికారులను ఆదేశించిన పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ గారు. గ్రామస్థులు గ్రామంలో డ్రైన్స్ లేవని, మురుగునీరు పారుదలకి ఇబ్బంది పడుతున్నామని చెప్పగా, సంబంధిత గ్రామీణ నీటి సహాయక ఇంజనీరు వారికి "మేజిక్ డ్రైన్స్" మంజూరు చేయుటకు ప్రతిపాదించమని ఆదేశించియున్నారు. రైతులకు సకాలంలో వ్యవసాయ ఉపకరణాలు మంజూరుకు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ సహాయకులను ఆదేశించారు.

- వీరఘట్టం, సమయం న్యూస్



# మంత్రిని కలిసిన కార్మిక నాయకులు

పటాన్ చెరు(జిన్నారం), జూలై 9, సమయం న్యూస్ : జిన్నారం మండలం బొల్లారం పారిశ్రామికవాడలోని హెరెక్స్ పరిశ్రమ యూనియన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా రాములు నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా వరప్రసాద్ రెడ్డిలు ఇటీవల విజయం సాధించారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం నగరంలోని సచివాలయంలో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మంత్రి వెంకటస్వామి మాట్లాడుతూ హెరెక్స్ పరిశ్రమలో విజయం సాధించినందున వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పరిశ్రమలో పనిచేసే కార్మికులు ఎదుర్కొనే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. యాజమాన్యాలు కార్మికులశ్రేయస్సుకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ జనరల్ సెక్రెటరీ లఖన్ సింగ్, కార్మిక నాయకులు ధర్మేందర్ యాదవ్, ఉద్యానంద్, ఉమాకాంత్, తివారి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్టీయూ ఆధ్వర్యంలో భారత్ బంద్ విజయవంతం

మేడ్చల్ మల్కాజిగిరి, సమయం న్యూస్, జూలై 9 : నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని మరియూ కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఈరోజు మేడ్చల్ మల్కాజిగిరి మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వర్గము పట్టణంలో ఆల్ ట్రేడ్ యూనియన్ CITU, BRTU, AITUC, AIFTU న్యూ, IFTU,TUCI సంఘాల ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞానకేంద్రం నుంచి ఇంద్ర పార్క్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అక్కడ సమ్మె సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా BRTU రాష్ట్ర అధ్యక్షుడు G.రాంబాబు యాదవ్* మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు బడా పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాల సవరణ చేయడం సరికాదని రోజుకు 8 గంటల పని విధానానికి స్వస్తి పలికి 10 గంటలు పని చేయాలని చెప్పడం కార్మిక వర్గాన్ని శ్రమదోపిడి కి గురి చేయడమని, ఆవేదన వ్యక్తం చేశారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 2019 మోటార్ వెహికల్ చట్టం రద్దు చేయాలని, అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని రైతులపై బలవంతంగా రుద్దుతున్న నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతుగా పాల్గొన్నా కార్మిక సంఘాలకు G.రాంబాబు యాదవ్ గారు, టాక్సీ & గిగ్ వర్కర్స్ విభాగం విభాగం రాష్ట్ర అధ్యక్షులు అత్తినమోని నాగేష్ కుమార్ గారు,మహ్మద్ రఫియుద్దీన్. పోతరాజు వీరయ్య గారు పొన్నం రాజు గౌడ్ గారు గాజులపాటి నరేష్ గారు* ఈ కార్యక్రమంలో పాల్గొన్న తదితర డ్రైవర్స్ మిత్రులకి ధన్యవాదాలు తెలిపారు.




# గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్

పటాన్ చెరు(జిన్నారం), జూలై 9, సమయం న్యూస్ : మండల కేంద్రమైన జిన్నారంలో గల గిరిజన గురుకుల కళాశాలలో ఈ నెల 12న స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ ఏ వెంకటనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపిసి గ్రూపులలో మిగిలి ఉన్న ఖాళీలను భర్తీ చేయుటకు ఈనెల 12న స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నామని, అర్హత ఉత్సాహం కల విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటల వరకు కళాశాలకు రాగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మారావు నగర్ నాలా ను పరిశీలించిన కమిషనర్ ఆర్ వి కర్ణన్

హైదరాబాద్, జూలై 09: ముషీరాబాద్ సర్కిల్ నాగమయ్య కుంట నుండి పద్మారావు నగర్ వరకు చేపట్టిన నాలాను జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ పరిశీలించారు. గతంలో ఎస్ ఎన్ డి ద్వారా చేపట్టిన నాలా అభివృద్ధి పనులను ఇతర కారణాల వల్ల చివరి భాగంలో పూర్తి కాలేదు. మిగిలిపోయిన అసంపూర్తిగా ఉన్న నాలా పనులు సత్వరమే పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. అందుకు కావలసిన నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వరద సందర్భంగా నాలాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాలా భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓపెన్ నాలా పై స్లాబ్ పనులు, సరిహద్దు వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్ష కాలంలో వరద ఏర్పడిన సందర్భంలో గాని, రోడ్డు మరమ్మత్తులు చేసే సందర్భంలో గాని భద్రతా చర్యల్లో భాగంగా హెచ్చరిక బోర్డులు పెట్టకుండా ప్రమాదాలు జరిగిన సందర్భంలో సంబంధిత ఇంజనీర్ పై క్రమశిక్షణ చర్యలు తప్పవని ఇంజనీర్ అధికారులను ఆదేశించారు. కమీషనర్ వెంట జోనల్ కమీషనర్ రవి కిరణ్, డిప్యూటీ కమిషనర్ రామ సుజా రెడ్డి, జోనల్, సర్కిల్ స్థాయి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.








## ఆలయానికి సౌండ్ సిస్టం అందజేత

పటాన్ చేరు(జిన్నారం), జూలై 9, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా జన్నారం మండలం మంగంపేట గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ మాచబోయిన మల్లేశం స్థానిక రామాలయానికి బుధవారం సౌండ్ సిస్టంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో భక్తిపారవశ్యమైన గీతాలు పెట్టడానికి, భజన కార్యక్రమాలు చేసుకోవడానికి ఉపయోగపడే విధంగా సౌండ్ సిస్టం వినియోగించాలని ఆయన సూచించారు. ఆలయ కమిటీ చైర్మన్ పంబాల గణేష్ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కత్తుల రవికుమార్, శ్రీశైలం, శ్రీకాంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించిన పిఎంఓ ఆఫీస్ డైరెక్టర్ మన్మీత్ కౌర్

హైదరాబాద్, జూలై 09: పిఎంఓ ఆఫీస్ డైరెక్టర్ మన్మీత్ కౌర్ ఖైరతాబాద్ ఇందిరా నగర్, బన్సీలాల్ పేట్ లోని జి వై రెడ్డి నగర్ లో నిర్మించిన రెండు పడకల గదుల నిర్మాణాలు బుధవారం పరిశీలించారు. ముందుగా ఇందిరా నగర్ లో రెండు పడకల నిర్మాణాలను పరిశించించి లబ్ధిదారుల ఇంట్లోకి వెలికి స్వయంగా ఆమె మాట్లాడారు. మంజూరు కానప్పుడు మీరు ఎక్కడ ఉన్నారని లబ్ధిదారులను ఆమె అడిగారు. ఇంతకు ముందు ఇదే స్థలంలో గుడిసెలు వేసుకొని ఒక్క రూమ్ లో ఉండే వారమని లబ్ధిదారులు ఆమె కు వివరించారు. సముదాయంలో ఏవైనా సమస్యలు, నిర్వహణ ఎలా చేసుకుంటున్నారని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి మాట్లాడుతూ... సముదాయంలో నిర్వహణ కోసం నిర్మించినా కమర్షియల్స్ షాపులు కిరాయికి ఇవ్వడం జరుగుతుందని, అట్టి సొమ్ముతో సముదాయం లిఫ్ట్, కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధి ఆమెకు వివరించారు. అంగన్వాడీ, బస్తీ దవాఖాన, పాఠశాల దగ్గర్లో ఉన్నాయా అంటూ మహిళా లబ్ధిదారులను అడిగారు. అంగన్వాడీ టీచర్ అందిస్తున్న సేవలు వివరించారు. ఇందిరా నగర్ కాలనీ లో దగ్గర లోనే బస్తీ దవాఖానా, అంగన్వాడి, పాఠశాల అన్ని వసతులు ఉన్నాయని లబ్ధిదారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాలు అర్హులైన వారికి అందించేందుకు మేళాలు ఏర్పాటుకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. పెన్షన్, స్వయం సహాయక సంఘాలు ఆర్థికాభివృద్ధి పొందిన రుణాలు ఎలా సద్వినియోగం చేసుకుంటున్నారని డైరెక్టర్ మహిళలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్, మహిళలకు రుణాలు పొందుతున్నట్లు మహిళలు వివరించారు. అంతకు ముందు హౌసింగ్ అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో చిత్ర ప్రదర్శన రెండు పడకల నిర్మాణ పరిస్థితిని హౌసింగ్ అధికారులు వివరించారు. గతంలో ఇన్ సీటు పరిస్థితి ని వారు వివరించారు. తదనంతరం బన్సీలాల్ పేట్ జి వై రెడ్డి రెండు పడకల గదుల నిర్మాణ సముదాయాన్ని పరిశీలించారు. ఇక్కడ కూడా అవే ప్రశ్నలు డైరెక్టర్ అడిగి లబ్ధిదారుల నుండి వివరాలను తెలుసుకున్నారు. డైరెక్టర్ మన్మీత్ కౌర్ తో పాటు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి గౌతం, జిహెచ్ఎంసి, హౌసింగ్ కార్పొరేషన్ సిఈ లు నిత్యానంద, చైతన్య కుమార్, ఎస్ ఈ వెంకట రెడ్డి, నర్సింగ రావు, ఈ ఈ పి వి రవీందర్, హైదరాబాద్ హౌసింగ్ పి డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు న్యూ ఢిల్లీ నుండి వచ్చిన పిఎంఓ డైరెక్టర్ కు రాష్ట్ర పురపాలక పట్టణాభివృది శాఖ సెక్రెటరీ ఇలంబర్తి, కమీషనర్ ఆర్. వి కర్ణన్, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి గౌతం ఆమెకు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చం అందజేశారు.







## బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

పటాన్ చెరు(జిన్నారం), జూలై 9, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని పలువురిని నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు బుధవారం పరామర్శించారు.మండల కేంద్రమైన జిన్నారంలో స్థానిక మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి తండ్రి మరణించడంతో, వారి కుటుంబాన్ని పటాన్ చేరు నియోజకవర్గ టిఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, జిన్నారం మాజీ జెడ్పిటిసి సభ్యులు కోలాన్ బాల్ రెడ్డి, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వెంకటేశం గౌడ్ లు ప్రమర్శించారు. శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు.జిన్నారం మండలంలోని నల్తూరు గ్రామంలో సీనియర్ కార్యకర్తలు యాటరాజు మాతృవియోగం పొందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాయకోటి రాజేష్, మాజీ సర్పంచులు శివరాజ్, జనార్ధన్, నరేందర్, ఖదీర్, సురేందర్ గౌడ్, ఆంజనేయులు, నాయకులు ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మోహన్, బీమ్ రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలి

*** జిల్లా కలెక్టర్ హేమావతి**





తొగుట జూలై 9(సమయం న్యూస్) : బుధవారం జిల్లా కలెక్టర్ తొగుట మండల కేంద్రంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ ను మరియు నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కంకర, ఇసుక, రాడ్ అన్ని సమపాళ్లలో కలిపి పది కాలాలపాటు మన్నికగా ఉండేలా ఇళ్ల నిర్మాణాలను దగ్గర ఉండి కట్టించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం తొగుట జడ్పీ హైస్కూల్ ను సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మెనూ ప్రకారం కాకుండా ఒక కూర మరియు గుడ్డు మాత్రమే ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేసి వివరాలను డీఈఓ కు పంపించాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడి భోజనం రుచికరంగా ఉందా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేందుకు ప్రభుత్వం రోజువారి మెనూ ను మధ్యాహ్న భోజనం కోసం రూపొందించిందని నేను మళ్ళీ వస్తానని మెనూ ప్రకారం భోజనం లేకుంటే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. అలాగే నేను ఒకప్పుడు టీచర్ నే అని విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి విద్యాబుద్ధులు నేర్పి భావి పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ పర్యటనలో తొగుట తాసిల్దార్ శ్రీకాంత్, ఎంఈఓ నర్సయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ తదితరులు ఉన్నారు.



న్యూ ఢిల్లీ నుండి వచ్చిన పిఎంఓ డైరెక్టర్ కు రాష్ట్ర పురపాలక పట్టణాభివృది శాఖ సెక్రెటరీ ఇలంబర్తి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

# కార్మికుల శ్రమను కార్పొరేట్ శక్తులను కట్టబెట్టేందుకే లేబర్ కోడ్స్

*** కార్మికవ్యతిరేక 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,**

*** శివ్వంపేట లో ర్యాలీ,రాస్తారోకో**




శివంపేట్ జులై 9 (సమయం న్యూస్) : శివ్వంపేట లోని రామాలయం గుడి నుంచి తూప్రాన్ నర్సపూర్ ప్రధాన రహదారి పై వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడు అమలు చేస్తుందని అన్నారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను ముందుకు తీసుకొచ్చిందని అన్నారు. 2025..2026 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుకూలంగా కేటాయింపులు చేసిందన్నారు. సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టింది అన్నారు. ఉపాధి నిరుద్యోగం అధిక ధరలు ఆకలి అసమనతలు ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా ఈ సమస్యలను మరింత తీవ్ర రూపంలో దాల్చే ఆర్థిక విధానాలకు విచక్షణారహితంగా అమలు చేస్తుందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ లు, అసోసియేషన్లు 2025 జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించయని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 4 లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తున్నారనీ అన్నారు. 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని అన్నారు. సామాజిక భద్రత పథకాలను నిధులు తగ్గిస్తుందని అన్నారు. కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ను కఠినతరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కూడా బరితెగించేసిందని అన్నారు. పని స్థలాల వద్ద గేటు మీటింగ్లు కరపత్రాలు పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నిటిని తుంగలోకి తొక్కుతుందన్నారు. చట్టాలు అమలు చేయని యజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ విభాగం మార్చడం స్కీమ్ వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించకుండా వేట్టి చాకిరి చేసే విధంగా లేబర్ కోడ్ లు రూపొందించారని అన్నారు. ఈచ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మికుల సమ్మెకు నిర్వీర్యం చేస్తూ సమ్మెలేని పరిస్థితిలను ఈ కోడ్ ల ద్వారా కల్పించి కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అందుకే నాలుగు లేబర్ కోడ్ లను తిప్పి కొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మిక వర్గానికి చాలా అవసరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూలై 5 తేదీన పనిగంటలను పెంచుతూ జీవో నెంబర్ 282 తీసుకొస్తుంది. ఈ జీవో వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ఈ జీవోను రద్దు చేయకపోతే కార్మికులను ఐక్యం చేసుకొని జిల్లా వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని ఆమె హెచ్చరించారు. అసంఘటిత రంగ కార్మికులైనా ప్రైవేటు, ట్రాన్స్పోర్ట్, హమాలి కార్మికులకు వేల్ఫేర్ బోర్డు లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థల ప్రైవేట్ కరణ ఆపాలని లేకపోతే దేశవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి దీర్ఘకాలిక పోరాటాలు నిర్వహిస్తామని ఆమె హెచ్చరించారు. ఉదయం నుండే పలు పరిశ్రమలు బంద్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శంకర్,వెంకటేష్, బిక్షపతి, రేణుక, విజయలక్ష్మి, గోపమ్మ, స్వామి,బాలకృష్ణ వసంత,మాధవి, అంగన్వాడీ టీచర్లు, జిపి కార్మికులు పలు రంగాల కార్మికులు పరిశ్రమల కార్మికుల తదితరులున్నారు.



## అనసూయమ్మ మరణం బాధాకరం..

*** నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.**

తొగుట జూలై 9 (సమయం న్యూస్) : మండలంలోని కాన్గల్ కు చెందిన మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి గారి శ్రీకాంత్ రెడ్డి మాతృమూర్తి అనసూయమ్మ మరణం బాధాకరమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. కాన్గల్ లో అనసూయమ్మ దశ దిన ఖర్మ లో పాల్గొని ఆమె చిత్ర పటానికి నివాళిలు అర్పించి, ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఘనపూర్ లో ఇటీవల మరణించిన పుల్లగూర్ల భాగ్యమ్మ, కుంభాల ఇస్తారమ్మ, మరుపల్లి నరేష్ గౌడ్ ల కుటుంబాలను వారు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న కొమ్ము కిషన్ ను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు కడతల రవీందర్ రెడ్డి, కొత్త కిషన్ రెడ్డి,బాణపురం కృష్ణారెడ్డి, నామిలే భాస్కరా చారి, ఆస యాదగిరి, దోమల కొమురయ్య, బోధనం కనకయ్య, వేల్పుల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

### భూ భారతి రెవెన్యూ సదస్సులో

# సమస్యల పై వచ్చిన విన్నపాలను ఆగస్టు 15 లోగా పరిష్కరించండి



మహబూబ్ నగర్ జూలై9(సమయం న్యూస్) : రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. భూత్పూర్ మండలం తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెవెన్యూ దరఖాస్తులను పరిశీలించారు. తహశీల్దార్ కార్యాలయం లో భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారం పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూత్పూర్ మండలంలో జరిగిన రెవెన్యూ సదస్సులలో 635 మంది భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తు చేసుకోగా వాటిలో 310 మందికి నోటీసులు అందజేశామని తహశీల్దార్ వివరించారు.దరఖాస్తుల లో మిస్సింగ్ సర్వే నెంబర్, సాదా బైనామా, తదితర సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ కు వివరించారు తెలిపారు. దరఖాస్తులు విచారణ త్వరగా పూర్తి చేసి పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ కిషన్, నాయబ్ తహసీల్దార్ గీత, ఆర్ఐ వెంకటేష్, రెవిన్యూ సిబ్బంది, ఉన్నారు.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక



# నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

* **జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయి..**

మహబూబ్ నగర్ జులై 9(సమయం న్యూస్) : ఎంపిడిఓ లు, పంచాయతీ సెక్రెటరీలు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరంలో ఎంపిడిఓ లు, ఎ.పి.ఎం. లు, పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన వెబ్ఎక్స్, సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల, గ్రామ స్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని. వన మహోత్సవం కార్యక్రమం కోసం గుంతలు వందకు వంద శాతం చేయాలని. ప్లాంటింగ్ కోసం సిద్ధంగా ఉంచాలని. పామ్ ఆయిల్ పంట ఏర్పాటు చేసేందుకు స్థలాలను అగ్రికల్చర్ అధికారులతో గుర్తించాలని, ఆయిల్ పామ్ పంట



ఏర్పాటు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని, ఉపాధి హామీ పథకం కింద ఆయిల్ పామ్ పంట ఏర్పాటు చేయాలని. ఎంపిడిఓ లు మండల సమాఖ్య, గ్రామ సంఘం ల లో పాల్గొనాలి. గ్రామంలో శానిటేషన్, ఇతర సమస్యలను పరిష్కరించాలి. ఇందిరా మహిళ శక్తి సంబరాలు మూడు నియోజకవర్గాల వారిగా కళజాత చే డి.ఆర్.డి.ఓ. వారికి షెడ్యూలు ఇవ్వడం జరిగిందని, ఎంపిడిఓ లు కళజాతను సమన్వయంతో ఇందిరా మహిళ శక్తి, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించేలా చూడాలని. పెన్షన్లు, డెత్, స్పౌస్ కేసులు, పెర్మనెంట్ మైగ్రేషన్ వంటివి ఎప్పటికప్పుడు పరిశీలించి పెండింగ్ లో ఉండకుండా చూడాలని పంచాయతీ సెక్రెటరీలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 10,410 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, అందులో ఐదు వేలు మాత్రమే మార్క్ ఔట్ అయ్యాయని, వందకు వంద శాతం మార్క్ ఔట్ చేసి బేస్మెంట్ పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్ రెడ్డి, డి.ఆర్.డి. ఎ. నరసింహులు, హౌసింగ్ పిడి భాస్కర్, డి.పి.ఓ. పార్థసారథి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపిడిఓ లు, ఎ.పి.ఎం లు, పంచాయతీ సెక్రెటరీలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎస్సై కి అభినందనలు..

రాయపోల్, జూలై 9: రాయపోల్ నూతన ఎస్సైగా పదవి బాధ్యత చేపట్టిన కుంచం మానస ను మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన ఓబిసి మోర్చ సెక్రటరీ బంటు చందు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

# గురువు లేకపోతే అంతా చీకటే..!

* **నేడు గురుపూజోత్సవం శుభాకాంక్షలు**
* **శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్**

శివంపేట జులై 9 (సమయం న్యూస్) : శ్రీ శ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ గారి మాటల్లో గురువులేనివాడు అంధుడితో సమానం అనే నానుడి ఉంది.. వ్యక్తికి తొలి గురువు అమ్మే, కానీ గురువు మాత్రం రెండో తల్లి. మనిషి రెండు సార్లు జన్మిస్తాడని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. తల్లిదండ్రుల కలయికతో తొలిసారి... విశ్వసనీయమైన గురువును అంగీ కరించడం ద్వారా రెండోసారి జన్మిస్తాడు. గాయత్రి మాత సహకారంతో వేద విజ్ఞానం, వ్యక్తిత్వం అలవరుచుకోవడంలో గురువు తండ్రి పాత్రను పోషిస్తాడు. జీవితంలో సరైన మార్గంలో నడిపించడానికి గురువు బోధనలు ఉపయోగపడతాయి. గురువే లేకపోతే అజ్ఞానం అనే చీకటి లోనే మనిషి కూరుకుపోతాడు. ఆచార్యుడు ప్రమాదం నుంచి మనల్ని కాపాడే వ్యక్తి కూడా. ఉపనిషత్తులలో కఠోపనిషత్తుకు విశిష్ట స్థానం ఉన్నది. ఇది హృదయోపాసన ద్వారా ముక్తిని సాధించే విద్యను ప్రవచించింది. దీనిలో మృత్యువే గురువు. ఇది మృత్యుం



జయ విద్యను ఉపదేశించింది. శంకరాచార్యులు భాష్యం రాసిన పది ఉపనిషత్తులతో ఇది కూడా ఒకటి. వ్యక్తి తనకు తోచిన విధంగా ప్రయాణం చేసి దానికి సంబంధించిన అనుభవం పొందుతాడు. మార్గంలో సూచనలు లేకపోతే ప్రయాణం దారి తప్పే అవకాశాలు ఎక్కువ. జ్ఞాన బోధ వల్ల జీవితానికి మార్గనిర్దేశం కలుగుతుంది. అది గురువు వల్లే సాధ్యం. అస్పష్టమైన ఆలోచనలుండే వ్యక్తి పొగమంచులాంటి వాడు. పొగమంచులో ప్రయాణం, అంధుడి ప్రయాణం లాంటిది. గురువు సమాచారం అందించి, మద్దతు ఇచ్చి సహాయం చేస్తాడు. గురువులు, పరమ గురువులు లేరని కొందరు వాదిస్తారు. తన గురించి తెలుసుకోవాలనే తపించువారికి గురువు దర్శనమిస్తాడు. ప్రతి సద్గురువు ఒకే లక్ష్యాన్ని కలిగి ఉంటాడు. తన చుట్టూ చేరిన శిష్యులకు వారి నిజ స్వరూపాన్ని గుర్తుచేసి, అమరులని, వెలుగు స్వరూపులని ఎవరికి వారు అనుభవం ద్వారా తెలుసుకొనేటట్టు మార్గదర్శకత్వం చేస్తాడు. గురువు తన సాన్నిధ్యం శిష్యుడిలో మార్పునకు శ్రీకారం చుడుతుంది. అది అయస్కాంతం వద్ద ఇనుప ముక్కలో కలి గిన మార్పు లాంటిది.మానవజాతి మొదలైనప్పటి నుంచి గురుశిష్య పరంపర ఆరంభమైంది. యోగశాస్త్రం ప్రకారం 'సమస్త జీవుల హృదయాలలో ఉన్న దైవమే గురువులందరికీ గురువు. సమస్త జ్ఞానానికి, పరిపూర్ణతకు అతడే బీజం'.గురువు అనే తత్త్వం లేక సిద్ధాంతం గురువు రూపం ద్వారా పనిచేస్తుంది. పూర్వ కాలంలో శిష్యులకు గురువు బాధ్యతలను అప్ప గించేవాడు. ఇక్కడ గురువు చెప్పిన పనిని, ప్రశ్నించకుండా శిష్యుడు చేయాలి. కాని నేటి తరంలో శిష్యులకు స్వతంత్రం ఎక్కువైంది. వేద కాలంలో గురువులను శిష్యులు నిత్యం ప్రసన్నం చేసుకునేవారు. విద్యాభ్యాసం పూర్తయి నంత వరకూ శిష్యుడు గురువు సంరక్ష ణలో ఉండేవాడు. గురువులను గౌరవించి, ఆరాధించే నిజమైన శిష్యుడు విద్యలో పురోగమించేవాడు.లోకా నికంతటికీ జ్ఞానాన్ని అందించిన గురువు వ్యాసుడు కాబట్టి ఆయన జన్మ తిథి అయిన ఆషాఢ శుద్ధ పూర్ణిమను గురు పూర్ణిమగా జరుపుకోవడం భారతీయ సంప్రదాయం. మామూలు రోజులలో కన్నా గురు పూర్ణిమ నాడు గురువు నుంచి వెలువడే ఆశీర్వచనాలు వేయి రెట్లు ఎక్కువగా లభిస్తాయి. అం దుకే ఆ రోజు గురుపూజోత్సవంలో పాల్గొని గురువు కరుణా కటాక్షాలు పొందుతారని నమ్ముతారు.



# మీకు అండగా నేనున్నా ! ధైర్యంగా ఉండండి

* **పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్ చెరు(గుమ్మడిదల),జూలై 9, సమయం న్యూస్ : మీకు అండగా నేనున్నాను ధైర్యంగా ఉండండి అని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గుమ్మడిదల రైతులకు ధైర్యం చెప్పారు. పటాన్చెరువు నియోజకవర్గం లోని గుమ్మడిదలలో సర్వేనెంబర్ 109 భూ సమస్యలపై బాధిత రైతులు బుధవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా రైతులు భూమికి సంబంధించి ఎదురవుతున్న సమ స్యలు న్యాయం కోసం ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ధైర్యంగా ఉండండి మీకు నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి బాధ్యతగా ముందుంటానని తెలి పారు. అధికారులు, సంబంధిత శాఖలతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కుమార్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, వాసుదేవారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, మల్లేష్, భాస్కర్, జయపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నారాయణ యాదవ్, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలి

* **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్, జులై 9 (సమయం న్యూస్) : పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని దివ్య గార్డెన్స్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాలలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టేందుకు పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, ప్రతి విద్యార్థికి పాఠశాల స్థాయిలోనే చట్టంపై అవగాహన కల్పించాలని సూచించారు. మండలాల వారీగా ఎంఈఓలు ప్రతి పాఠశాలలో ఈ చట్టంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. 2012లో అమలులోకి వచ్చిన ఈ చట్టం ప్రకారం 18 ఏళ్ల లోపు బాలలపై లైంగిక నేరాలకు పాల్పడినవారికి కఠిన శిక్షలు విధించే అవకాశం ఉందని చెప్పారు. అలాగే ఈ కేసుల విచారణ వేగంగా పూర్తయ్యేలా చట్టం రూపొందించబడిందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నిపుణుడు డేవిడ్ రాజు ఉపాధ్యాయులకు పోక్సో చట్టం, పాఠశాలల నిర్వహణ, వ్యక్తిత్వ వికాసం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, అధికారులు పోక్సో చట్టంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాల్గొన్న విద్యార్థులు, వక్తలకు, ఎన్‌సీసీ సభ్యులకు కలెక్టర్ జ్ఞాపికలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, ఎంఈఓలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సిఐటియు నాయకుల నిరసన

పటాన్ చెరు (గుమ్మడిదల),జూలై 9,సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల, జిన్నారం మండల పారిశ్రామిక వాడాలలో దేశవ్యాప్త బంద్ కారణంగా బుధవారం సిఐటియు నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా బొంతపల్లి పారిశ్రామిక వాడలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ గుమ్మడిదల మండలంలోని పలు ప్రాంతాలలో నిర్వహించడం జరిగింది. కాజిపల్లి పారిశ్రామికవాడలో కూడా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు స్వస్తిపలికాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# ఆ పరిశ్రమలను పునరుద్ధరించండి : కేంద్రమంత్రిని కోరిన శ్రీధర్ బాబు

తెలంగాణలో మూతపడిన రెండు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల పునరుద్ధరణకు చొరవ చూపాలని కేంద్రమంత్రికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ మంత్రి హెచ్డీ కుమారస్వామిని కలిసి ఆ మేరకు వినతి పత్రం సమర్పించారు. పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి కల్పన ద్వారా జాతీయ స్థూల దేశీయోత్పత్తికి గణనీయంగా దోహదపడాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా తెలంగాణలో



మూతపడిన పరిశ్రమల పునరుద్ధరణపై దృష్టి సారించామని పేర్కొన్నారు. పెద్దపల్లిలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ విజయవంతంగా నడుస్తోందని, ఇదే మాదిరిగా ఆదిలాబాద్ జిల్లాలోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(CCI), భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచలోని స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ను పునరుద్ధరిస్తే తెలంగాణ ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామికాభివృద్ధికి మేలు జరుగుతుందని వివరించారు. ఈ పరిశ్రమలు పునరుద్ధరిస్తే స్థానిక ప్రజలకు ఉపాధి లభిస్తుందని, ఆ దిశగా కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరారు. తమ విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి కుమారస్వామి సానుకూలంగా స్పందించారని, ఆ రెండు పరిశ్రమల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# జిన్నారం మండల కురుమ సంఘం కమిటీ ఎన్నిక

పటాన్ చెరు(జిన్నారం), జూలై 8,సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా జన్నారం మండలంలోని వివిధ గ్రామాల కురుమ కుల సభ్యులంతా కలిసి మాదారం గ్రామంలో మండల కురుమ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బూరగడ్డ పుష్ప నాగేష్, గూడెం మల్లయ్య ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కురుమ సంఘం మండల అధ్యక్షునిగా గుండా రాము ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షునిగా కురుమ రమేష్, కార్యదర్శి కొప్పుల ప్రభును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుండా రాము మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవి ఇచ్చిన పెద్దలకు, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కురుమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నిమ్జ్ భూసేకరణ వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య..



సంగారెడ్డి జులై 9 (సమయం న్యూస్) : జహీరాబాద్‌లో ఏర్పాటవుతున్న నిమ్జ్ (NIMZ) కి సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో నిమ్జ్ ప్రత్యేక అధికారి రాజు, ఆర్డీవో రామిరెడ్డి, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు, ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ... నిమ్జ్ ప్రాజెక్టు ఫేస్1కు అవసరమైన భూమి సేకరించాల్సి ఉందని దాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఫేస్ వన్ లో మొత్తం 3,240 ఎకరాల భూమి అవసరం కాగా, ఇప్పటివరకు 2,888 ఎకరాల భూమి మాత్రమే స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన భూసేకరణ ఇంకా పూర్తికాలేదని, సంబంధిత గ్రామాల రైతులు, భూమి యజమానులతో సన్నిహితంగా చర్చించి సమస్యలను పరిష్కరించి భూసేకరణను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు.నిమ్జ్ ద్వారా పరిశ్రమలు, ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు,



## మెగా ఆధార్ క్యాంపుకు విశేష స్పందన...

* **మండలాల వారీగా ఆధార్ క్యాంపులు**
* **అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్..**

కొత్తగూడెం జులై 9(సమయం న్యూస్) : కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మెగా క్యాంపుకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది అని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించు మెగా ఆధార్ క్యాంపును అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ప్రారంభించారు. ఆధార్ వివరాల నవీకరణ, చిన్నపిల్లల బయోమెట్రిక్ నమోదు, చిరునామా మార్పులు, మొబైల్ నెంబర్ అనుసంధానం వంటి సేవలు ఒకే చోట అందుబాటులో ఉండటంతో పెద్ద ఎత్తున ప్రజలు మెగా ఆధార్ క్యాంపుకు విచ్చేసి సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున మెగా ఆధార్ క్యాంపు కు ప్రజలు తరలివచ్చారని, వారికి అనుగుణంగా కావలసిన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి బృంద సభ్యులు ఆధార్ సమస్యలపై తగిన పరిష్కారాలు చూపించారన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, వారి సౌకర్యార్థం ప్రతి మండల కేంద్రంలో ఆధార్ క్యాంపును నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పెద్ద ఎత్తున ప్రజలు ఆధార్ నవీకరణ మరియు సవరణకు వస్తున్నందువలన ప్రతి మండలంలో షెడ్యూల్ వారిగా ఆధార్ క్యాంపులు ప్రజలకు మరింత సౌకర్యంగా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 23 మండలాల్లో వేర్వేరు తేదీల్లో ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూలై 10, 11 తేదీలలో : కొత్తగూడెం, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, జులూరు పాడు, చంద్రుగొండ మండలాలకు కలెక్టర్ కార్యాలయంలోని నవ భారత్ హాలులో ఆధార్ సేవలు అందించనున్నారు. జూలై 14, 15, 16 తేదీలలో : భద్రాచలం, బుర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం మండలాలకు భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలో, యెల్లందు, టెకులపల్లి, అల్లాపల్లి, గుండాల మండలాలకు యెల్లందు మున్సిపల్ కార్యాలయంలో క్యాంపులు జరుగుతాయి. జూలై 15, 16, 17 తేదీలలో : దమ్మపేట ఎంపీడీఓ కార్యాలయంలో దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మరియు ఆస్వారాపేట మండలాలకు, మణుగూరు ఎంపీడీఓ కార్యాలయంలో మణుగూరు, ఆస్వాపురం, పినపాక మరియు కారకగూడెం మండలాలకు క్యాంపులు నిర్వహించనున్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం 90 శాతం రాయితీ

* **పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్**

సంగారెడ్డి జులై9 (సమయం న్యూస్) : పంట మార్పిడిని ప్రోత్సహిస్తూ, మూడు రెట్లు అధిక దిగుబడి కలిగించే బహువార్షిక వాణిజ్య పంట అయిన ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం రాయితీ కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు, బుధవారం సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ మండలం, గోవిందపూర్ గ్రామంలోని రైతు నాగిశెట్టి రాథోడ్ పొలంలో జిల్లా ఉద్యానశాఖ మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య హాజరై మొక్కలను నాటారు, ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్



పి. ప్రావీణ్య మాట్లాడుతూ,, . ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం 90 శాతం రాయితీతో మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తోందని తెలిపారు, అంతేగాక, మొదటి నాలుగు సంవత్సరాల పాటు అంతర పంటల సాగుకు గాను ప్రభుత్వం ప్రతి ఎకరానికి రూ.4200 ప్రోత్సాహకంగా అందిస్తోందని తెలిపారు, రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతోపాటు, మొక్కలు పెరిగే కాలంలో ఖర్చులను తక్కువ చేస్తుందని అన్నారు, ఈ సంవత్సరం సంగారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ విస్తరణకు 3750 ఎకరాల లక్ష్యం ప్రభుత్వం నిర్దేశించిందని, ఇప్పటికే జూన్ నెలలో 200 ఎకరాల్లో మొక్కల నాటుదల పూర్తి అయిందని జిల్లా అధికారులు తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు తగిన వాతావరణం, రైతులు పంట మార్పిడికి స్పందించి ఆయిల్ పామ్ పంటను స్వీకరిస్తే, దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి పి. సోమేశ్వరరావు, ఆర్డీవో రామిరెడ్డి, ఉద్యాన అధికారి పండరి, తహసీల్దార్ దశరథ్, గోద్రెజ్ ఆగ్రోవేట్ సంస్థ ప్రతినిధులు కొండలరావు, వెంకటేశ్వర్లు, డ్రిప్ కంపెనీల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు

# సమగ్ర విద్య, కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం..

* **కేజీబీవీ బాలికల పాఠశాల ను(మైనారిటీ) ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య**

సంగారెడ్డి జులై9(సమయం న్యూస్) : జహీరాబాద్ మండల, హోతి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను (మైనారిటీ), జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు, అనంతరం క్లాస్ రూములను పరిశీలించిన కల్లెక్టర్, విద్యార్థులతో మాట్లాడారు, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందరికి అందాయా అని అడిగి తెలుసు కున్నారు, విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు నూతన శైలి బోధనా పద్ధతులు పాటించాలంటూ ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా గణిత శాస్త్రం, సైన్స్, ఇంగ్లీష్ వంటి ముఖ్యమైన సబ్జెక్టుల్లో పిల్లలకు ఆత్మవిశ్వాసం పెంపొందించేలా బోధన జరగాలనిఅన్నారు, పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజన సదుపాయాలపై కలెక్టర్ పరిశీలించారు. వంటగదిని తనిఖీ చేసి, అక్కడ శుభ్రత పరిస్థితులు, భోజన పదార్థాల నాణ్యతను పరిశీలించారు, ప్రత్యేకంగా మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో కలసి భోజనం చేశారు. భోజన రుచి, నాణ్యత, వంటి అంశాలను ప్రత్య క్షంగా పరిశీలించారు, కలెక్టర్, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా మెనూ ప్రకారం భోజనం అందించాలిని



ఆదేశించారు, ఆపై స్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, నిత్యవసర సామాగ్రి నిల్వలు, నిల్వ విధానాలపై అధికారుల పలు సూచనలు చేశారు, అన్నివస్తువులు సక్రమంగా నిల్వ చేయాలనీ, ఉపయోగించిన పదార్థాలపై స్పష్టమైన రికార్డులు ఉండాలన్నారు. ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రాంరెడ్డి, తహసీల్దార్ దశరథ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు,



## వసతి గృహాలను ఆకస్మిక తనికి నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్

భద్రాద్రి కొత్తగూడెం జులై 9(సమయం న్యూస్) : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మంగళవారం పడమటి నర్సాపురం లోని అశ్రమ గర్ల్స్ హైస్కూల్, పోస్టుమెట్రిక్ గిరిజన బాలికల వసతిగృహం మరియు వేపలగడ్డ లో ఉన్న మహాత్మజ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారంను అందిచడంతో పాటు నాణ్యమైన విద్య మరియు మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్స్ కు ఆదేశించారు. ఈ సందర్బంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయ మూర్తి పరిశీలించారు. హాస్టల్ పరిసరాల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సౌచాలయాలు శుభ్రం గా ఉంచుకోవాలని హాస్టల్ ప్రిన్సిపాల్ మరియు వార్డెన్ ను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహర మెనూ ను పరిశీలించి పరిశీలించారు.

# లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి

* **కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**
* **ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష**

నిజామాబాద్, జూలై 09(సమయం న్యూస్). : ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, భూసేకరణ, భారీ వర్ష సూచనల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, భూభారతి తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,



డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వైద్యాధికారులు, హౌసింగ్ ఏ.ఈలు, ఐకేపీ ఏ.పీ.ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షిస్తూ, అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టర్ సూచనలు చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా విభజిస్తూ, సత్వరమే వాటిని ఆన్లైన్లో ఉప్లోడ్ చేయాలన్నారు. ఆగస్టు 14నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. కాగా, భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన సూచనల దృష్ట్యా, అవసరమైన ప్రాంతాలలో ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇదివరకు అతివృష్టి సమయాలలో తీసుకున్న చర్యలను సమీక్షించుకుని, ప్రస్తుతం కూడా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. కొత్త రేషన్ కార్డులు, పేర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా, వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులకు మంజూరీలు తెలుపాలని సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా నిబంధనకు అనుగుణంగా వ్యవహరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టేలా వారికి ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని, ఈ సందర్భంగా అక్రమాలకు తావులేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజోపయోగ పనుల కోసం భూసేకరణ జరిపిన స్థలాలను ఆయా నిర్మాణాల నిమిత్తం సంబంధిత శాఖలకు అప్పగిస్తూ, పనులకు శ్రీకారం చుట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, భూభారతి అమలుపై ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష

నిజామాబాద్, జూలై 09(సమయం న్యూస్) : బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి బుధవారం కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, భూభారతి అమలు తీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను నిశితంగా పరిశీలిస్తూ, త్వరితగతిన వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. పేద కుటుంబాలకు సొంత ఇంటిని కల్పించేందుకు గాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పథకం అమలులో నిర్లక్ష్యానికి తావు లేకుండా వ్యవహరించాలన్నారు. లబ్ధిదారులు అందరు ఇంటి నిర్మాణం చేపట్టేలా తోడ్పాటును అందిస్తూ ప్రోత్సహించాలని సూచించారు. ఆర్థిక స్థోమత లేని వారికి ఐకేపీ, మెప్మా ద్వారా రుణాలు ఇప్పిస్తూ, ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చొరవ చూపాలన్నారు. ఇసుక రవాణాలో అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. అదేవిధంగా అర్హులైన కుటుంబాలకు



కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, కొత్తగా పేర్ల నమోదు, తొలగింపు కోసం వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ మంజూరు చేయాలని సూచించారు. మీసేవ కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అధికముగా వసూలు చేయకుండా చూడాలన్నారు. ఎవరైనా నిర్ణీత రుసుముకంటే ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తే, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమీక్షలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ నియోజక వర్గంలో బైరామల్ గూడ చెరువు పరిస్థితిని సమీక్షించిన హైడ్రా కమిషనర్ రంగనాథన్

* **ఎల్బీనగర్ చెరువుల కబ్జాకు స్థానిక ఎమ్మెల్యే అండదండలు - మల్‌రెడ్డి రాంరెడ్డి**

జులై 9 (సమయం న్యూస్) : బైరామల్ గూడ చెరువు కబ్జాకు సంబంధించి రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి గారు హైడ్రా కమీషనర్ రంగనాథన్ గారి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన హైడ్రా కమీషనర్ రంగనాథన్ గారు తన అధికార బృందంతో కలిసి చెరువును పరిశీలించి కబ్జా అయిన స్థలాన్ని పరిశీలించారు. వీలైనంత త్వరలో ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. చెరువు పరిసరాల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను త్వరితగతిన తొలగించేందుకు చర్యలు చేపడతామని, ఇందుకు సంబంధించి అన్ని శాఖల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరొకసారి ఎల్బీనగర్ లో పర్యటించి అన్ని చెరువులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని రంగనాథ్ గారు తెలిపారు. బైరామల్ గూడ చెరువు కబ్జా గురించి గతంలో రేవంత్ రెడ్డి



గారు మల్కాజ్ గిరి ఎంపీగా, టీపీసీసీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు తీవ్రంగా స్పందించడం జరిగిందని మల్‌రెడ్డి రాంరెడ్డి గారు తెలిపారు. బైరామల్ గూడ చెరువును ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, తన అనుచరులు కబ్జా చేయడం వల్లనే హస్తినాపుర డివిజన్ రెడ్డి కాలనీ తో పాటు 150 కాలనీల నుండి వచ్చే వరద నీరు వివిధ కాలనీలలోని ఇండ్లకు చేరుతుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అండదండలతో చాపల చెరువు, బైరామల్ గూడ చెరువులతో పాటు ఎల్బీనగర్ లోని ఇంకా కొన్ని చెరువులు కబ్జా చేసి, ప్లాట్లు చేసి అమ్ముకున్నారని మల్‌రెడ్డి రాంరెడ్డి గారు ఆరోపించారు. ఎల్బీనగర్ లోని చెరువులను పరిరక్షించడానికి అధికార యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టి, పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.

## మంత్రి సీతక్కకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన కోరని రాజ్ కుమార్

హైదరాబాద్ 09, జూలై (సమయం న్యూస్): రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసురి ధనసరి అనసూయ (సీతక్క) పుట్టినరోజు పురస్కరించుకొని పెద్ద ఎత్తున ఆమె శ్రేయోభిలాషులు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సామాన్య ప్రజల నుండి ఉన్నత శ్రేణి రాజకీయ నాయకులు వరకు ఎంతో



గుర్తింపు అభిమానం సంపాదించుకున్న మంత్రి సీతక్క పుట్టినరోజును ఆమెకు శుభాకాంక్షలు తెలియజేయడం ద్వారా ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో బుద్వేల్, రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ కోరని రాజ్ కుమార్ మంత్రి సీతక్కను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్ఛం, పెన్సిల్ తో గీచిన సీతక్క చిత్ర పటాన్ని అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సీతక్క మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి సామాన్య ప్రజలకు అండగా నిలవాలని కోరని రాజ్ కుమార్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం: కృష్ణా జలాలపై మంత్రి ఉత్తమ్ సంచలన వ్యాఖ్యలు

* ఏపీకి మేలు చేసేలా కేసీఆర్ సర్కార్ వ్యవహరించిందన్న ఉత్తమ్
* రాయలసీమ లిఫ్ట్ టెండర్లకు పరోక్షంగా సహకరించారని విమర్శ
* పదేళ్లలో కీలక ప్రాజెక్టులు పూర్తి చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని వ్యాఖ్య

గత పదేళ్ల పాలనలో కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇది ఆంధ్రప్రదేశ్‌కు మేలు చేసేందుకు జరిగిన కుట్ర అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వం కీలక ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం వల్లే రాష్ట్రం తన హక్కులను కోల్పోయిందని ఆయన విమర్శించారు. బుధవారం ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర ప్రజాప్రతినిధుల సమక్షంలో నీటిపారుదల ప్రాజెక్టులపై ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. "ఉమ్మడి రాష్ట్రంలో



ప్రారంభించిన ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే, కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా దక్కేది. కానీ, గత ప్రభుత్వం వాటిని పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది" అని అన్నారు. అంతేకాకుండా, 2016లో కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అపెక్స్ కౌన్సిల్‌కు గత ప్రభుత్వం లిఖితపూర్వకంగా తెలిపిందని ఆయన గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని భారీగా పెంచుకుంటున్నా, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ చేపట్టినా గత ప్రభుత్వం అడ్డుకోలేకపోయిందని ఉత్తమ్ ఆరోపించారు. "రాయలసీమ లిఫ్ట్ టెండర్ల ప్రక్రియ పూర్తయ్యే వరకు అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని కుట్రపూరితంగా వాయిదా వేశారు. దీనివల్ల ఏపీకి మేలు జరిగింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే నాగార్జునసాగర్ ఆయకట్టు ఎడారిగా మారే ప్రమాదం ఉంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 2019కి ముందే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి ఎంతో మేలు జరిగేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## కేంద్ర ప్రభుత్వం ఇప్పుడేం చెబుతుంది? : కవిత

* గుజరాత్‌లో కుప్పకూలిన గంభీర వంతెన
* ప్రమాదంలో పది మందికి పైగా మృతి
* ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ లేదన్న కవిత



గుజరాత్‌లో మరో వంతెన కూలిన ఘటనపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ఈ ప్రమాదాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ గొప్పగా చెప్పుకునే 'గుజరాత్ మోడల్', 'డబుల్ ఇంజన్ సర్కార్' పనితీరు ఇదేనా అంటూ ఘాటు విమర్శలు చేశారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లోనే వంతెనలు ఎందుకు కూలుతున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ ఘటనతో బీజేపీ డబుల్ ఇంజన్ మోడల్ మరోసారి బయటపడిందని ఆయన అన్నారు. ప్రజల ప్రాణాలు తీస్తున్న ఇలాంటి నిర్లక్ష్యంపై బీజేపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారుల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ) లేదా ఇతర ఏజెన్సీలతో ఈ ఘటనపై విచారణ జరిపించాలని కోరారు. ఇదే అంశంపై ఎమ్మెల్సీ కవిత కూడా స్పందిస్తూ, డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయిందని విమర్శించారు. "మొన్న మోర్బీ వంతెన కూలి వందల మంది చనిపోయిన ఘటన మరువక ముందే, ఇప్పుడు గంభీర వంతెన కూలి పది మంది మృతి చెందడం బాధాకరం. బీజేపీయేతర రాష్ట్రాల్లో చిన్న సంఘటన జరిగితే రాద్ధాంతం చేసే కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ఏం సమాధానం చెప్తుంది?" అని కవిత ప్రశ్నించారు. గుజరాత్‌లోని వడోదర జిల్లాలో మహిసాగర్ నదిపై ఉన్న గంభీర వంతెన మంగళవారం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో పలు వాహనాలు నదిలో పడిపోగా, సుమారు పది మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.

## రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్రమంత్రి గ్రీన్ సిగ్నల్..
# యూరియా అధిక వాడకంపై ఆందోళన

* తెలంగాణకు అవసరమైన యూరియా సరఫరాకు జేపీ నడ్డా హామీ
* ఎరువుల సరఫరాకు మంత్రి జేపీ నడ్డా ఆదేశాలు
* యూరియా వాడకం 21 శాతం పెరగడంపై కేంద్రం ఆందోళన
* ఎరువులు పక్కదారి పట్టకుండా చూడాలని అధికారులకు సూచన
* సేంద్రియ సాగుకు 'ప్రణామ్' పథకం ద్వారా ప్రోత్సాహం



తెలంగాణకు అవసరమైన యూరియా కోటాను పెంచాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. రాష్ట్ర రైతాంగానికి ఎరువుల కొరత రాకుండా చూస్తామని హామీ ఇచ్చింది. అయితే, అదే సమయంలో రాష్ట్రంలో యూరియా వాడకం పెరగడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులతో భేటీ అయి రాష్ట్రానికి యూరియా కోటాను పెంచాలని కోరారు. ఈ విజ్ఞప్తిపై స్పందించిన కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా యూరియాను వెంటనే సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. సరఫరా అయిన యూరియాను వ్యవసాయేతర పనులకు మళ్లించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అన్ని జిల్లాలకు సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో, తెలంగాణలో యూరియా వాడకం పెరగడంపై మంత్రి నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 202425 యాసంగి సీజన్‌లో రాష్ట్రంలో యూరియా అమ్మకాలు ఏకంగా 21 శాతం పెరిగాయని ఆయన గుర్తు చేశారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ సాగును ప్రోత్సహించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. 'ప్రణామ్' పథకం కింద రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని ఆయన వివరించారు.

## రాజకీయ పార్టీలలో విభేదాలు, గొడవలు సహజమే

* ప్రేమ్ సాగర్ రావుతో విభేదాలపై వివేక్ స్పందన
* జిల్లాకు ఎమ్మెల్యేనే రాజు అని వ్యాఖ్య
* అందరినీ కలుపుకుని ముందుకెళ్తామన్న వివేక్

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతో తనకు విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న ప్రచారానికి రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి తెరదించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయంపై స్పష్టత ఇచ్చారు. "జిల్లాకు ఎమ్మెల్యేనే రాజు. ఆ రాజుకు మంత్రులుగా మా సహాయం అవసరమైతే తప్పకుండా చేసి పెడతాం" అని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలలో గ్రూపులు, గొడవలు చాలా సాధారణమని, రాష్ట్రంలోని ప్రతి పార్టీలోనూ ఇలాంటివి ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో, "బీఆర్ఎస్‌లో కేటీఆర్, కవిత మధ్య గొడవలు లేవా?" అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త నేతలందరినీ కలుపుకొని ముందుకు వెళ్తామని వివేక్ తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను మీనాక్షి నటరాజన్ గుర్తిస్తున్నారని, అందరికీ తగిన అవకాశాలు వస్తాయని భరోసా ఇచ్చారు. ఇదే సందర్భంగా ఆయన గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మంత్రులను కలవడానికి కూడా ప్రజలకు అవకాశం ఉండేది కాదని ఆరోపించారు. తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలా కాదని, పాశమైలారం ఘటన జరిగిన వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించి ధైర్యం నింపారని గుర్తుచేశారు. గతంలో కొండగట్టులో అంత పెద్ద ప్రమాదం జరిగినా కేసీఆర్ కనీసం



అటువైపు వెళ్లలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా మంత్రులను కలుస్తున్నారని అన్నారు. కార్మికులు, గిగ్ వర్కర్ల హక్కుల కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి కనీస వేతనం అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివేక్ హామీ ఇచ్చారు.



## హెచ్‌ఎం వేధిస్తున్నారంటూ రోడ్డెక్కిన బాలికలు

* కోటపల్లిలో ఆశ్రమ పాఠశాల విద్యార్థినుల ఆందోళన
* ఫిర్యాదు చేస్తే టీసీ ఇస్తానని బెదిరిస్తున్నారని ఆరోపణ
* ప్రస్తుత హెచ్‌ఎంను తొలగించి మహిళను నియమించాలని డిమాండ్

మండలంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం ఉదయం ఉద్రిక్తత నెలకొంది. తమ హెడ్ మాస్టర్ (హెచ్‌ఎం) తీరుకు నిరసనగా విద్యార్థినులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. పీఓ మేడం రావాలంటూ నినాదాలు చేస్తూ నిరసనను వ్యక్తం చేశారు. పాఠశాల హెచ్‌ఎం అసభ్యకరంగా మాట్లాడుతూ తమను ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థినులు ఆరోపించారు. వసతి గృహంలో సరైన భోజనం పెట్టడం లేదని, ఈ విషయంపై ఎవరికైనా ఫిర్యాదు చేస్తే టీసీ ఇచ్చి పంపిస్తానని బెదిరిస్తున్నారని వాపోయారు. రెండు రోజుల క్రితం కూడా ఇదే విధంగా ఆందోళన చేసేందుకు ప్రయత్నించగా, హెచ్‌ఎం తమను బుజ్జగించి తిరిగి పాఠశాలకు పంపించారని తెలిపారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడం వల్లే తాము రోడ్డెక్కాల్సి వచ్చిందని విద్యార్థినులు పేర్కొన్నారు. బాలికల పాఠశాలలో మహిళా హెచ్‌ఎంను నియమిస్తే తమకు ఇలాంటి ఇబ్బందులు ఉండవని, వెంటనే ప్రస్తుత హెచ్‌ఎంను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థినుల ఆందోళన విషయం తెలుసుకున్న కోటపల్లి ఎస్ఐ రాజేందర్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని, నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, విద్యార్థినులకు న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## ఒవైసీ కాలేజీని కూల్చివేయకపోవడంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందన

* పాతబస్తీ సూరం చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఒవైసీ ఫాతిమా కాలేజీ
* 10 వేల మందికి పైగా పేద ముస్లిం యువతులు చదువుకుంటున్నారన్న రంగనాథ్
* మానవతా దృక్పథంతో కూల్చివేత చర్యలను నిలిపివేశామని వెల్లడి



పాతబస్తీలోని సూరం చెరువు పరిరక్షిత ప్రాంతంలో (ఎఫ్‌టీఎల్) ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ నిర్మించిన ఫాతిమా కాలేజీ కూల్చివేతకు సంబంధించి వెల్లువెత్తుతున్న విమర్శలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టత ఇచ్చారు. సామాన్యుల నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికారులు, ఒవైసీ కాలేజీ విషయంలో ఎందుకు మినహాయింపు ఇస్తున్నారని వస్తున్న ప్రశ్నలకు ఆయన వివరణ ఇచ్చారు. ఈ విషయంపై ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ... "ఫాతిమా కాలేజీని ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించినందున గత ఏడాది సెప్టెంబర్‌లోనే కూల్చివేసేందుకు ప్రయత్నించాం. అయితే, ఆ కాలేజీలో 10,000 మందికి పైగా పేద ముస్లిం బాలికలు, యువతులు కేజీ నుంచి పీజీ వరకు ఎలాంటి ఫీజులు లేకుండా ఉచితంగా విద్యనభ్యసిస్తున్నారని మా దృష్టికి వచ్చింది" అని తెలిపారు. పేద ముస్లిం మహిళల అభ్యున్నతికి ఈ విద్యాసంస్థ ఎంతో దోహదపడుతోందని ఆయన అన్నారు. ఒక సామాజిక ప్రయోజనం కోసం నడుస్తున్న సంస్థ కావడంతోనే మానవతా దృక్పథంతో ఆలోచించి కూల్చివేత చర్యలను నిలిపివేశామని రంగనాథ్ వివరించారు. అయితే, ఇతర ఎంఐఎం నేతల అక్రమ నిర్మాణాల విషయంలో కఠినంగానే వ్యవహరించామని ఆయన స్పష్టం చేశారు. "ఇప్పటికే ఎంఐఎం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కబ్జా చేసిన అనేక భారీ నిర్మాణాలను కూల్చివేశాం. సుమారు రూ.1000 కోట్ల విలువైన ఆస్తులను మజ్లిస్ నాయకుల నుంచి స్వాధీనం చేసుకున్నాం. చాంద్రాయణగుట్టలో ఓ ఎంఐఎం కార్పొరేటర్ స్థలాన్ని కూడా రికవరీ చేశాం" అని ఆయన గుర్తుచేశారు. కేవలం సామాజిక కారణాలతోనే ఫాతిమా కాలేజీపై చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్నామని, దీన్ని బలహీనతగా చూడవద్దని ఏవీ రంగనాథ్ పరోక్షంగా ప్రస్తావించారు.

## హైడ్రా ఎఫెక్ట్.. జలకళ సంతరించుకున్న బతుకమ్మ కుంట

* చెత్త దిబ్బ నుంచి 4 నెలల్లోనే రూపు మార్చుకున్న చెరువు
* రూ.7 కోట్లతో బతుకమ్మ కుంట సుందరీకరణ
* బతుకమ్మ పండగ నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేనున్న అధికారులు

ఒకప్పుడు చెత్తాచెదారం, నిర్మాణ వ్యర్థాలతో నిండిపోయి కనుమరుగైన బాగ్ అంబర్‌పేట్‌లోని బతుకమ్మ కుంట ఇప్పుడు



జలకళతో ఉట్టిపడుతోంది. కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే హైదరాబాద్ లేక్ డెవలప్‌మెంట్ అండ్ కన్జర్వేషన్ అథారిటీ (హైడ్రా) అధికారులు చెరువు రూపురేఖలను పూర్తిగా మార్చేశారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు సుదీర్ఘకాలం చేసిన పోరాటం, న్యాయస్థానం జోక్యంతో ఈ అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయి. ప్రభుత్వ రికార్డుల ప్రకారం 14 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు, కాలక్రమేణా కబ్జాలకు గురై కేవలం 5.15 ఎకరాలకు పరిమితమైంది. దీని పరిరక్షణ కోసం వీహెచ్ పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చివరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లడంతో పనుల్లో కదలిక వచ్చింది. ఓ వ్యక్తి ఈ స్థలం తనదంటూ కోర్టును ఆశ్రయించినా, అది చెరువేనని హైకోర్టు స్పష్టం చేయడంతో అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో రూ.7 కోట్ల వ్యయంతో హైడ్రా అధికారులు అభివృద్ధి పనులు చేపట్టారు. చెరువులో పేరుకుపోయిన చెత్త, మట్టిని తొలగించి పూడిక తీస్తుండగా, భూగర్భ జలాలు ఒక్కసారిగా పైకి ఉబికివచ్చి చెరువును నింపేశాయి. ఇది డ్రైనేజీ నీరు కాదని, స్వచ్ఛమైన భూగర్భ జలమేనని వాటర్‌బోర్డు అధికారులు నిర్ధారించారు. ప్రస్తుతం చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, పిల్లల పార్క్, ఓపెన్ జిమ్, బతుకమ్మ వేడుకల కోసం ప్రత్యేక వేదిక నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రానున్న సెప్టెంబర్ నాటికి, బతుకమ్మ పండగ సమయానికి చెరువును పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామని అధికారులు తెలిపారు.

## హెచ్‌సీఏ అధ్యక్షుడు
# జగన్మోహనరావు అరెస్ట్

* ఐపీఎల్ టికెట్ల వివాదంలో హెచ్‌సీఏ అధ్యక్షుడు అరెస్ట్
* జగన్మోహనరావుతో పాటు మరొకరిని అదుపులోకి తీసుకున్న సీఐడీ



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు జగన్మోహనరావును సీఐడీ అధికారులు బుధవారం అరెస్ట్ చేశారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఫ్రాంచైజీతో టికెట్ల విషయంలో తలెత్తిన వివాదమే ఈ అరెస్టుకు దారితీసింది. ఆయనతో పాటు మరో వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. గత ఐపీఎల్ సీజన్ సందర్భంగా హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం మధ్య టికెట్ల కేటాయింపుపై తీవ్ర విభేదాలు తలెత్తాయి. తమకు టికెట్లు కేటాయించలేదనే కారణంతో హెచ్‌సీఏ అధికారులు సన్‌రైజర్స్‌కు చెందిన కార్పొరేట్ బాక్స్‌కు తాళం వేయడం వివాదాస్పదమైంది. హెచ్‌సీఏ వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం హైదరాబాద్ నుంచి తమ ఫ్రాంచైజీని తరలిస్తామని హెచ్చరించింది. ఈ క్రమంలోనే హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావుపై తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. విచారణ జరిపిన విజిలెన్స్ అధికారులు, జగన్మోహనరావు ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చినట్లు తమ నివేదికలో నిర్ధారించారు.

## ఆమె నా ఐఫోన్, లాప్‌టాప్ దొంగిలించింది..
# ఎదురు కేసు పెట్టిన ఆర్‌సీబీ పేసర్ యశ్ దయాల్

* ఆర్‌సీబీ క్రికెటర్ యశ్ దయాల్‌పై లైంగిక ఆరోపణలు
* పెళ్లి పేరుతో వాడుకున్నాడని ఘజియాబాద్‌లో యువతి ఎఫ్ఐఆర్
* ఆరోపణలను ఖండించిన యశ్.. ప్రయాగ్‌రాజ్‌లో ఎదురు ఫిర్యాదు
* వైద్యం పేరుతో లక్షల రూపాయలు తీసుకుందని వెల్లడి
* ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమై మోసం చేసిందన్న క్రికెటర్



ఐపీఎల్ 2025 విజేత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) పేసర్ యశ్ దయాల్ తీవ్ర వివాదంలో చిక్కుకున్నాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగికంగా వాడుకున్నాడని ఓ యువతి ఆరోపణలు చేయగా, అసలు ఆమె ఒక దొంగ అని, తన డబ్బు, వస్తువులు కాజేసిందని యశ్ దయాల్ ఎదురు ఫిర్యాదు చేయడం సంచలనం సృష్టిస్తోంది. ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఈ వివాదం కొత్త మలుపు తీసుకుంది. ఘజియాబాద్‌కు చెందిన ఓ యువతి ఫిర్యాదు మేరకు యశ్ దయాల్‌పై ఆదివారం ఇందిరాపురం పోలీస్ స్టేషన్‌లో బీఎన్ఎస్ సెక్షన్ 69 కింద ఎఫ్ఐఆర్ నమోదైంది. పెళ్లి పేరుతో నమ్మించి లైంగికంగా వాడుకున్నాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. ఐదేళ్లుగా తాము రిలేషన్‌షిప్‌లో ఉన్నామని, ఈ విషయంపై జూన్ 21న యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు కూడా ఐజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. ఈ ఆరోపణలపై యశ్ దయాల్ తీవ్రంగా స్పందించాడు. ప్రయాగ్‌రాజ్‌లోని ఖుల్దాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయన సదరు మహిళపై ఎదురు ఫిర్యాదు చేశాడు. 2021లో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఆమె పరిచయమైందని, అప్పటి నుంచి మాట్లాడుకుంటున్నామని తెలిపాడు. తన ఐఫోన్, లాప్‌టాప్ దొంగిలించిందని ఆయన ఆరోపించాడు. అంతేకాకుండా తన కుటుంబానికి, తనకు వైద్య చికిత్సల పేరుతో లక్షలాది రూపాయలు అప్పుగా తీసుకుని తిరిగి చెల్లించలేదని పేర్కొన్నాడు. షాపింగ్ కోసం కూడా పలుమార్లు డబ్బు తీసుకుందని, వీటన్నింటికీ తన వద్ద ఆధారాలున్నాయని యశ్ దయాల్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఘజియాబాద్ పోలీసులు తనపై కేసు నమోదు చేశారని తెలిసిన తర్వాతే తాను న్యాయపరంగా పోరాడాలని నిర్ణయించుకున్నట్లు యశ్ దయాల్ తెలిపాడు. సదరు మహిళతో పాటు ఆమె కుటుంబ సభ్యులు ఇద్దరిపై, మరికొందరిపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తన మూడు పేజీల ఫిర్యాదులో కోరాడు.

## వెనక్కి తగ్గిన సెన్సార్..
### అనుపమ చిత్రానికి 96 కట్స్ అవసరం లేదు..!




కేంద్రమంత్రి, నటుడు సురేశ్ గోపి, నటి అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'. ఈ చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వడంపై ఇంతకాలం అభ్యంతరం వ్యక్తం చేసిన బోర్డ్ ఇప్పుడు వెనక్కి తగ్గింది. ముందు చెప్పిన విధంగా 96 కట్స్ వద్దని కేవలం రెండే మార్పులు చేయమని కోరింది. ఈ మేరకు సెన్సార్ బోర్డ్ తరఫు న్యాయవాది కేరళ హైకోర్టులో తన వాదన వినిపించారు. సినిమా టైటిల్ విషయంలో చిన్న మార్పు చేయమని కోరారు. 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' అని కాకుండా ఇందులో హీరోయిన్ పేరుకు అద్దం పట్టేలా 'వి జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' లేదా 'జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'గా టైటిల్ మార్చమని తెలిపారు. సినిమాలోని ఓ కోర్టు సన్నివేశంలో హీరోయిన్ పేరును మ్యూట్ చేయమని కోరారు. అలా కాని పక్షంలో ఇదే తరహా సన్నివేశాలు భవిష్యత్తులో వచ్చే అవకాశం ఉందని.. కొన్ని మతాలవారి సెంటిమెంట్స్‌కు అది ఇబ్బంది కలిగించవచ్చని వివరించారు. బోర్డు తరఫు న్యాయవాది వాదనలు విన్న న్యాయస్థానం దీనిపై ఒక నిర్ణయానికి రావాలని, తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని చిత్రబృందాన్ని ఆదేశించింది.

**అసలు వివాదం ఏమిటంటే..:**

థ్రిల్లర్ కథాంశంతో 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' చిత్రాన్ని ప్రవీణ్ నారాయణన్ రూపొందించారు. సత్యం ఎప్పటికైనా విజయం సాధిస్తుందనేది ఉప శీర్షిక. ఇందులో జానకిగా అనుపమ కనిపించనున్నారు. లాయర్‌గా ప్రముఖ నటుడు సురేశ్ గోపి నటించారు. కోర్ట్‌రూమ్ డ్రామా మూవీ విషయంలో సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. సీతాదేవి మరో పేరు జానకి కావడం, సినిమాలో లైంగిక దాడికి గురైన మహిళ పాత్రకు ఆ పేరు పెట్టడం సమంజసం కాదని సెన్సార్ బోర్డు చిత్ర బృందానికి తెలిపింది. సినిమా పేరు మార్చాలని కోరింది. అంతేకాకుండా, పలు కట్స్ సూచించింది. సెన్సార్ నిర్ణయంపై టీమ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. జానకి అనే పేరు మారిస్తే.. సినిమాలో చాలామార్పులు చేయాల్సి ఉంటుందని అది వీలుపడదని తెలిపింది. ఈ క్రమంలోనే సెన్సార్ జాప్యాన్ని వ్యతిరేకిస్తూ నిర్మాతలు కోర్టును ఆశ్రయించారు.

సినిమా



## నేను ప్రధానిని
# కాలేను

హిమాచల్ ప్రదేశ్ లోని మాండ్యా ఎంపీగా కొనసాగుతున్న బాలీవుడ్ నటి కంగనా రనౌత్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. మీరు రాజకీయ రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలనుకుంటున్నారా.. ప్రధాని కావాలన్న లక్ష్యం ఏమైనా ఉందా..?అనే ప్రశ్నకు కంగనా సమాధానమిచ్చారు. "నేను భారత ప్రధాని పదవికి సమర్థురాలినని అనుకోవడం లేదు. ఆ కోరిక కూడా నాకు లేదు. దేవుడు నన్ను ప్రధానిని చేయడు. సామాజిక సేవ నా నేపథ్యం కాదు. పూర్తిగా ప్రజా సేవకు అంకితమయ్యే మనస్తత్వం నాది కాదు.' అంటూ చెప్పుకొచ్చింది. తాను రాజకీయ జీవితాన్ని పూర్తిగా ఆస్వాదించలేకపోతున్నానన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకువస్తోన్న సమస్యలపై ఆశ్చర్యం వ్యక్తంచేశారు. ఒకప్పుడు తాను నాస్తికురాలినని తర్వాత ఆధ్యాత్మిక ప్రయాణం వైపు వచ్చానని అన్నారు. రాజకీయ రంగం చాలా భిన్నమైనదని, తాను మహిళల హక్కుల కోసం పోరాడానని అన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకువస్తున్న సమస్యలు చూసి ఆశ్చర్యం కలుగుతోందని చెప్పారు. 'నేను ఎంపీని.. కానీ, ప్రజలు నా వద్దకు పంచాయతీస్థాయి సమస్యలు తీసుకువస్తున్నారు. రోడ్లు బాగాలేవని చెబుతుంటారు. అది రాష్ట్ర ప్రభుత్వం స్థాయిదని నేను చెప్పినప్పటికీ వారు అర్థం చేసుకోరు. 'మీ సొంత డబ్బును ఉపయోగించి సమస్యను పరిష్కరించండి' అని అంటారు' ఇదేంటో అర్థం కావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు కంగన.

# కొన్ని రోజులు సైలెంట్‌గా..

స్టార్ బ్యూటీ శ్రుతి హాసన్ తన పాత్రలతో ప్రేక్షకులను అలరించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ ఫ్యాన్స్‌తో చిట్ చాట్ చేస్తుంది. తన సినిమా విశేషాలతో పాటు వ్యక్తిగత విషయాలను కూడా పంచుకుంటుంది. అయితే, సోషల్ మీడియాలో మాత్రం శ్రుతి రేంజ్ వేరే లెవెల్. ఆమె పెట్టే ఫొటోలు, పోస్టులు.. విపరీతమైన క్రేజ్ ఈ అమ్మడి సొంతం. కానీ, ఇప్పుడు అందరికీ షాకిస్తూ ఓ నిర్ణయం తీసుకుంది. కొద్దిరోజులు సోషల్ మీడియాకు దూరంగా ఉండబోతున్నట్లు శ్రుతి తన ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది. నిశ్శబ్దాన్ని ఆస్వాదించాలనుకుంటున్నట్లు పేర్కొంది. దీంతో అభిమానులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. తాజాగా ఆమె పెట్టిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. ఇక సినిమాల విషయానికి వస్తే, ప్రస్తుతం ఈ బ్యూటీ 'కూలీ' చిత్రంలో నటిస్తోంది. రజినీకాంత్, లోకేష్ కనగరాజ్ కాంబోలో యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో దీనిని తెరకెక్కించారు. కింగ్ నాగార్జున, ఉపేంద్ర, ఆమిర్ ఖాన్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీ ఆగస్టు 14న వరల్డ్‌వైడ్ రిలీజ్‌కు రెడీ అయింది.





## అలియా మాజీ పీఏ అరెస్ట్

బాలీవుడ్ నటీమణి అలియా భట్ మాజీ పీఏ వేదికా ప్రకాశ్ శెట్టిని పోలీసులు అరెస్ట్ చేశారు. అలియా భట్ వ్యక్తిగత ఖాతాతో పాటు ఆమె నిర్మాణ సంస్థ 'ఎటర్నల్ సన్‌షైన్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్' ఖాతాల నుంచి రూ. 76,90,892 మేర మోసం చేసినట్లు అలియా తల్లి, దర్శకురాలు సోనీ రజ్దాన్ ఇచ్చిన ఫిర్యాదుతో వేదిక ప్రకాశ్ శెట్టిని పోలీసులు అరెస్ట్ చేశారు. దాదాపు 5 నెలల గాలించిన తర్వాత వేదికా శెట్టిని బెంగళూరులో అరెస్టు చేశారు . 2021లో, వేదికా శెట్టి అలియా భట్ పీఏగా పని చేసింది. పోలీసులు 5 నెలలుగా ఆమె కోసం వెతుకుతున్నారు. ఆమెను కోర్టులో హాజరుపరుచనున్నారు. ఆమె వద్ద పని చేసిన సమయంలో అలియాకు సంబంధించిన ఫైనాన్షియల్ డాక్యుమెంట్లు, పేమెంట్స్, షెడ్యూల్ ప్లానింగ్‌లను వేదికనే చూసుకునేది. అదే సమయంలోనే వేదిక నకిలీ బిల్లులు సృష్టించి ఆలియా సంతకాన్నీ మార్ఫింగ్ చేసి ఈ మోసానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది.



శ్రద్ధా కపూర్ ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలు అప్రయత్నమైన స్టైల్ మరియు ట్రెండీ చీరలతో ఫ్యాషన్ ప్రియులకు విందుగా ఉన్నాయి. సాంప్రదాయ చీర నుండి గ్లామరస్ రెడ్ కార్పెట్ చీర లుక్స్ వరకు, డ్రేపింగ్ చీర విషయానికి వస్తే తన ఫ్యాషన్ ఎంపికలతో ఎలా అందరి దృష్టిని ఆకర్షించాలో నటికి తెలుసు.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.